# కర్నూలు । నంద్యాల వార్త

1 ఫిబ్రవరి , 2024 గురువారం పేజీలు 4


## వైసీపీ ప్రభుత్వంలో అన్ని కులాలకు మతాలకు ప్రాధాన్యత

- పట్టణంలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని ఆవిష్కరించిన ఎమ్మెల్యే



**బనగానపల్లె, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల సమీపంలో బనగానపల్లె నియోజక వర్గ కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో కవయిత్రి మొల్లమాంబ విగ్రహాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుమ్మరి శాలివాహన రాష్ట్ర కార్పొరేషన్ చైర్మన్ పురుషోత్తం, అవుకు మండల వైఎస్సార్సీపీ కన్వీనర్ కాటసాని తిరుపాల్‌రెడ్డిలు బుధవారం ప్రారంభించారు. అనంతరం రోడ్డు వెడల్పు కార్యక్రమంలో చేపట్టిన డివైండర్లల్లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి, కాటసాని తిరుపాల్‌రెడ్డిలు చేపట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో, బనగానపల్లె నియోజకవర్గ ప్రజల ఆశీస్సులతో బనగానపల్లె నియోజకవర్గాన్ని అన్ని విధాలా అభివృద్ధి పథంలోకి తీసుకువెళ్లడం జరుగుతుందని చెప్పారు. బనగానపల్లె నియోజకవర్గంలో శాలివాహనులు ఎప్పుడు కూడా తన వెన్నంటి ఉన్నారని గుర్తు చేశారు. వైసీపీ ప్రభుత్వంలో కుమ్మరి శాలివాహనులకు రాజకీయంగా కూడా ప్రత్యేక ప్రాధాన్యత ఇవ్వడం జరిగిందని చెప్పారు. కుమ్మరి శాలివాహనులు తమ కుటుంబంతో విడదీయరాని అనుబంధం ఉందని చెప్పారు. బనగానపల్లె పట్టణంలో రూ. 8కోట్ల తో రోడ్డు వెడల్పు కార్యక్రమాన్ని జీఎం టాకీస్ నుంచి యాగంటిపల్లె రహదారి వరకు రోడ్డు వెడల్పు కార్యక్రమం చేపట్టి రోడ్డు డివైండర్లను ఏర్పాటు చేయడం జరిగిందని చెప్పారు. అలాగే బనగానపల్లె పట్టణంలో రూ. 22కోట్లతో వందపడకల ఆసుపత్రి భవనాన్ని... 2లో

## ఎవరు వచ్చినా.. ఒకే..!

: హై రెకమెండేషన్‌తో వచ్చినా పార్టీ కోసం పని చేయాల్సిందే..
: బైరెడ్డి సిద్ధార్థ పనితీరు సొంతపార్టీ వారికే తెలుసు..
: నంద్యాల ఎంపీ, నందికొట్కూరు, పాణ్యం టికెట్‌లు మా వారికే : మాండ్ర శివానందరెడ్డి

**తెలుగుదేశం పార్టీలోకి కొత్తగా చేరేవారు ఎవరైనా సరే పార్టీ కోసం పని చేయాల్సిందే. ఎంతటి వారైనా, హై రెకమెండేషన్‌తో వచ్చినా నాకు ఒకే.. ఒకవేళ ఎవరైనా టికెట్ ఆశించి పార్టీలోకి రావాలనుకునే ఆలోచన ఉన్న వారికి ఆ అవకాశమేలేదని నంద్యాల పార్లమెంట్ టీడీపీ ఇన్‌చార్జ్ మాండ్ర శివానందరెడ్డి కుండ బద్దలు కొట్టినట్లు తన అభిప్రాయాన్ని వెల్లడించారు.**



**నందికొట్కూరుటౌన్, జనవరి 31, ప్రభాతవార్త :** మాండ్ర సొంత గ్రామమైన అల్లూరులోని తన స్వగృహంలో 'ప్రభాతవార్త'తో మాట్లాడుతూ మాజీ ఎమ్మెల్యే బైరెడ్డి రాజ శేఖరరెడ్డి, ఇతర ప్రముఖులు ఎవరు వచ్చినా తెలుగుదేశం పార్టీ అధిష్ఠానం నిర్ణయం తీసుకుం టుందని, ఇందులో తాము ఎలాంటి అభ్యంతరాలు చెప్పమ న్నారు. తెలుగుదేశం పార్టీ అధి ష్ఠానం ఆదేశాల మేరకు పార్టీ విజ యం కోసం అందరూ కృషి చేయాల్సిందేనన్నారు. నంద్యాల తెలుగుదేశం పార్టీ తరుపున ఎంపీ అభ్యర్థిగా తాను, నందికొట్కూరు అసెంబ్లీ అభ్యర్థిగా గిత్త జయ సూర్యను, పాణ్యం అసెంబ్లీ టీడీపీ అభ్యర్థిగా గౌరు చరితారెడ్డిని ఎన్ని కల బరిలోకి దించేందుకు పార్టీ అధిష్ఠానం ఇప్పటికే.. 2లో

## దోమలు బాబోయ్... దోమలు..!

- పెరుగుతున్న డెంగీ, మలేరియా కేసులు
- ప్రజారోగ్యంపై మున్సిపల్ అధికారుల తాత్సారం
- మున్సిపల్ అధికారుల వైఫల్యం పై ప్రజాగ్రహం



**రాత్రి పగలు తేడా లేకుండా దోమలు విజృంభించిపోతున్నాయి. డెంగీ, మలేరియా కేసులు రోజురోజుకు పెరిగిపోతూనే ఉన్నాయి. మునిసిపల్ అధికారులు మాత్రం ప్రజారోగ్యంతో తమకు సంబంధం లేనట్టు వ్యవహరిస్తున్నారనే విమర్శలు వస్తున్నాయి. నామమాత్రంగా దోమలు నివారణ చర్యలు చేపట్టారు. అసలు దోమలు పెరగడానికి కారణమే మునిసిపల్ అధికారులు అనడంలో సందేహం లేదు.**

**కర్నూలు, జనవరి 31, ప్రభాతవార్త :** సీజన్ పరంగా దోమలు పెరిగే కాలం మున్సిపల్ అధికారులకు తెలుసు. అలా దోమ గుడ్డు పెట్టి విస్తృతంగా వ్యాపించే సమయంలో పారిశుధ్య కార్మికులు స్ట్రైక్ చేశారు. దాంతో దోమలు వ్యాప్తి పెరుగుతుందనే స్పృహ లేకుండా వ్యవహరించారు. దోమ గుడ్డు పెట్టే ప్రాంతాలలో ప్రత్యామ్నాయ ఏర్పాట్లతో మందులు చల్లి ఒచడం తదితర పనులు చేపట్టి గుడ్డు దశలో నివారించి ఉండాల్సింది. కానీ ఇక్కడ మున్సిపల్ అధికారులు ఎలాంటి చర్యలు తీసుకోకుండా ఊరుకున్నారు. స్ట్రైక్ సమయంలో దోమ గుడ్డును అంతం చేయకపోవడంతో విపరీతంగా దోమలు పెరిగిపోయాయి. ఈ దోమల కారణంగా ప్రజలు నానా ఇబ్బందులు పడుతు న్నారు. సాయంత్రం 5 అయితే చాలు ఇళ్లలో ఉండలేని పరిస్థితి. బయటకు రాలేని పరిస్థితి. ఎక్కడ చూసినా విపరీతమైన దోమలే ఉంటున్నాయి. అంతేగాక మలేరియా కేసులు పెరిగిపోయాయి. జిల్లాలో డెంగీ కేసులు కూడా నమోదయ్యాయి. అధికారులు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాల్సిన పరిస్థితి ఉన్నప్పటికీ దోమల నివారణపై తాత్సారం చేస్తున్నారు. ఇతర పనులపై ప్రత్యేక దృష్టి పెట్టి ముందుకు సాగుతున్నారు. మునిసిపల్ విభాగం ఉన్నది ప్రజారోగ్యం కోసం... లేక వచ్చిన నిధులు డెవలప్మెంట్ పేరుతో ఖర్చు చేసి కమిషన్లు తీసుకోవడానికి అని విపక్ష సభ్యులు బహిరంగంగా విమర్శిస్తున్నారు.

దోమలు పెరిగాయంటే ఇప్పటికీ కొన్ని ప్రాంతాల్లో ఫాగింగ్ కూడా చేయించలేదు. దోమల నివారణపై చర్యలు ప్రారంభిం చామని మున్సిపల్ అధికారులు చెబుతున్నారు. కానీ ఆ చర్యలు నామమాత్రంగానే ఉన్నాయని ప్రజా సంఘాల నేతలు విమర్శిస్తున్నారు. ఈ మధ్యకాలంలో మున్సిపల్ సిబ్బంది సమ్మెలో ఉన్న కారణంగా ఎక్కడ చెత్త అక్కడే పడవేయడం, మురికి కాలువలు శుభ్రం చేయకపోవడం తదితర కారణా లతో దోమలు విపరీతంగా పెరిగిపోయా యని మున్సిపల్ అధికారులు చెబుతు న్నారు. అయితే పారిశుధ్య పనులు జరుగుతున్నాయి కదా దోమలు నిదా నంగా కంట్రోల్ అవుతాయనే భావనలో అధికారులు ఉన్నారు. ప్రజల ఫిర్యా దులు, విపక్ష సభ్యుల ఆందోళన నేపథ్యంలో కొన్ని చర్యలు చేపట్టారు, అవి కూడా పూర్తిస్థాయిలో చేపట్టలేదని ప్రజలు విమర్శిస్తున్నారు, ఇదిలా ఉండగా జిల్లాలో మలేరియా, డెంగ్యూ కేసులు విపరీతంగా పెరిగిపోతున్నాయి. ఇదే పరిస్థితి కొనసాగితే అనారోగ్యం పాలవుతామని ప్రజలు వాపోతున్నారు.

**వివరణ...** దోమల నివారణకు సంబంధించి మున్సిపల్ హెల్త్ ఆఫీసర్ ప్రభాతవార్తతో మాట్లాడారు. మున్సిపల్ శానిటేషన్ సిబ్బంది సమ్మెలో ఉన్న కాలంలో పారిశుధ్య పనులు జరగక కపోవడంతో సమస్య వచ్చిందన్నారు. కాలువలలో దోమల గుడ్డు నివారణకు చర్యలు చేపట్టకపోవడం వలన దోమలు విపరీతంగా పెరిగాయన్నారు. ప్రస్తుతం దోమల నివారణకు తమ వంతు పూర్తి స్థాయిలో చర్యలు చేపట్టామని ఆయన చెప్పారు. వారం పది రోజుల్లో దోమలు పెరుగుదల కంట్రోల్ అవుతుందని, సాధా రణ పరిసితి వస్తుందని ఆయన వివరిం చారు. కాగా డెంగీ, మలేరియా కేసులు రావడం దోమల పెరుగుదల కారణం కాదని ఆయన సమర్థించుకు న్నారు. మందు వేసవిలో సైతం డెంగీ కేసులు వచ్చాయని ప్రస్తుతం దోమల పెరుగుదల అందుకు కారణం కాదన్నారు.

## ఉద్యోగం పొందిన ప్రతిఒక్కరు నమ్మకంగా పనిచేయాలి

- టీజీ భరత్




**కర్నూలు న్యూసిటీ, జనవరి 31, ప్రభాతవార్త:** కొత్తగా ఉద్యోగంలో చేరే ప్రతిఒక్కరు ఆ కంపెనీకి నమ్మకంగా పనిచేయాలని కర్నూలు నియోజకవర్గ టిడిపి ఇంచార్జీ టీజీ భరత్ అన్నారు. బుధవారం నగరంలోని మౌర్యఇన్‌లో నూతనంగా ఉద్యోగాలు పొందిన యువతీ, యువకులకు ఆయన అపాయింట్‌మెంట్ లెటర్లు అందజేశారు. అనంతరం టీజీ భరత్ మాట్లాడుతూ ఈనెల 24న తన అధ్వర్యంలో నిర్వహించిన జాబ్ మేళా ద్వారా దాదాపు 400 మంది ఉద్యోగాలకు ఎంపికవడం సంతోషంగా ఉందన్నారు. ఒకరికి ఉద్యోగం వచ్చినా ఆ కుటుంబం మొత్తం బాగుపడుతుందన్నారు. ప్రతి ఒక్కరు కష్టపడి పనిచేసి ఒక గుర్తింపు సంపాదించుకోవాలని సూచించారు. వేతనం తక్కువ, ఎక్కువ అనే తేడా లేకుండా పనిచేయాలని...అనుభవం అధారంగా వేతనాలు పెరుగుతాయన్నారు. మంచి నాయకుడు, మంచి ప్రభుత్వం ఉంటే యువత భవిష్యత్తు బాగుటుందన్నారు. తాను గెలిచిన తరువాత కర్నూలుకు పరిశ్రమలు తీసుకువస్తానన్నారు. టిడిపి, జనసేన ప్రభుత్వంలో ఉద్యోగ అవకాశాలు మెండుగా ఉంటాయ న్నారు. ఈకార్యక్రమంలో శివప్రసాద్, జనార్ధన్, మంజునాథ్, ఈశ్వర్, విజయలక్ష్మీ తదితరులు పాల్గొన్నారు.

## నీ దగ్గర నా జాతకం చిట్టా ఉంటే.. విప్పేయ్..!

- నీకే ఈ ఎన్నికలలో కలిసివస్తుంది చెప్పేయ్..
- మీ పార్టీకే ఓట్లు పడతాయ్..
- దాగుడు మూతలు,దాపరికలు ఇక మీదట ఆపేయ్..
- మాజీ ఎమ్మెల్యే మీనాక్షిపై ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి స్వీట్ వార్నింగ్..



**ఆదోని, జనవరి 31, ప్రభాతవార్త** 20ఏళ్ల నుంచి నా రాజకీయమంటే నా సేవలు ఏంటో..నేను చేసిన అభివృద్ధి ఏంటో...ఆదోని ప్రజలకు తెలుసు..అందుకే మూడుసార్లు ప్రజలు ఆశీర్వదించారు నన్ను..ఇక నీ దగ్గర నా జాతకం ఉందని అంటున్నావు విప్పేయ్..నీకే కలిసి వస్తుంది కదా చెప్పేయ్.. నేను,నా కుటుంబం ఏదైనా అవినీతి, అరాచకాలు చేసి ఉంటే బయట పెట్టేయ్..మీ పార్టీకే ఓట్లు పడతాయి..దాగుడుమూతలు,దాపరికాలెందుకు ఇకమీదట అవన్నీ ఆపేయ్ నువ్వు చేయాలనుకుంది చేసేయ్ అంటూ ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డి మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడుకు స్వీట్ వార్నింగ్ ఇచ్చారు. మంగళవారం తెదేపా కార్యాలయంలో మాజీ ఎమ్మెల్యే మీనాక్షినాయుడు ఎమ్మెల్యే సాయిప్రసాద్‌రెడ్డిపై చేసిన వ్యాఖ్యలకు బదులుగా బుధవారం స్థానిక ఎమ్మెల్యే సాయి స్వగృహంలో పాత్రికేయుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే సాయి మాట్లాడుతూ రాజకీయాలు రాజకీయంగా చూడాలి అంతేకానీ వ్యక్తిగతంగా విమర్శలు చేయకూడదన్నారు. నా 20ఏళ్ల రాజకీయం గురించి నువ్వు మాట్లాడుతున్నావే 2004ఎన్నికల్లో నీకు టికెట్ రాకున్నప్పుడు ఆదోనిలో బిసి సామాజిక వర్గానికి చెందినటువంటి మహిళకు టికెట్ వస్తే ఆనాడు ఆదోనిలో నువ్వు చేసిన రచ్చ అంతా..ఇంతా..కాదు..ఎన్నికల సమయంలో ప్రభుత్వ వాహనాన్ని తగలబెట్టావన్నారు. మీ చంద్రబాబు ఫోటోను మీ అనుచరులతో చెప్పులతో కొట్టించావు నువ్వు మరిచిపోవచ్చు నేను ఇంకా మరవలేదన్నారు. ఇక నాటి నుండి నేటివరకు నా మీద పోటీకి నిలబడితే ముక్కి,మూలిగి కేవలం ఒక్కసారి మాత్రమే 250పైచిలుకు ఓట్లతో గెలిచావని అదీ నీ పరిస్థితి అంటూ మీనాక్షి వర్గం..తెదేపా ఓటు బ్యాంకుపై సాయి వేలెత్తి చూపించారు. ఇక నామీద మాట్లాడడానికి ప్రెస్‌మీట్‌లు పెట్టడానికి నీకు వానర సైన్యం ఉందంటూ మాట్లాడావు,నీ దగ్గర వానర సైన్యం ఉంటే నాపై సీతమ్మ,రామయ్య కృపా కటాక్షాలు ఉన్నాయన్నారు. ఎన్నికలు సమీపిస్తుండడంతో ఏదో ఒకటి నాపై నా కుటుంబంపై వాగాలని వాగుతున్నావ్ అంతేకానీ, మీ వాగుడుకి వణికిపోయే వారు మాత్రం ఇక్కడ ఎవరూ లేరన్నారు. మాది పుట్టుకతో రాయల్ ఫ్యామిలీ మీలా ప్రభుత్వం ఉన్నప్పుడు సొంతంగా ఫ్యాక్టరీలు స్థాపన చేసి రైతులకు అన్యాయం చేసి, నంద్యాల రైతులు నీ కొడుకు ఫ్యాక్టరీలోపలికి వచ్చి భాదితులు తమ గోడు చెప్పుకుంటే ఆరోజు శవంలా బయటకు తెలివచ్చారన్నారు. ఇవన్నీ నాకు తెలుసు కానీ రాజకీయాలను రాజకీయంగానే చూస్తా వ్యక్తిగతంగా మాత్రం నేను ఎన్నడూ తీసుకోను అంటూ మీనాక్షిపై చెలరేగిపోయారు. ఇకమీదటైనా ఇలాంటి నిరాధారమైన,ఆధారాలు లేని ప్రెస్‌మీట్‌లు పెట్టడం ఇంకొకరిపై బురద జల్లడం మానేసి ప్రజలకు మీరేం చేశారో..మీ పార్టీ తరుపున ఏం చేయాలనుకుంటున్నారో అది చెప్పుకోండి చాలు అన్నారు. నాలుగున్నరేళ్లగా నువ్వేమీ మాట్లాడలేదు అంటే నీ గొప్పతనం ఏం లేదు ఇక్కడ,నేను నా కుటుంబం,నా అనుచరులు ఎవరు తప్పు చేయలేదు కాబట్టి నీకు మాట్లాడడానికి ఏమీ లేక ఆగిపోయావు అంతే ఇక్కడ నువ్వేమీ త్యాగం చేసినట్టు కాదనేది తెలుసుకోవాలన్నారు. ఇక మిగిలింది ఈ ఎన్నికలు నేను మంచి చేసి ఉంటే ప్రజలు నన్ను గెలిపిస్తారు..నువ్వు మంచి చేస్తావు అనుకుంటే ప్రజలు నిన్ను గెలిపిస్తారని మాజీ ఎమ్మెల్యే మీనాక్షికి ఎమ్మెల్యే సాయి హితవు పలికారు. నాకు కూడా చాలా కోరిక ఉంది ఈ ఒక్కసారి నీతో ఈ ఎన్నికలలో తలపడాలని ఉంది నీకు టికెట్ రావాలని నీ అనుచరులు ఎలా కోరుకుంటున్నారో, నీ ప్రత్యర్థిగా నేను కూడా కోరుకుంటున్నానని తెలిపారు. ఈ సమావేశంలో ఎమ్మెల్సీ డాక్టర్ మధుసూదన్,మున్సిపల్ చైర్ పర్సన్ బోయ శాంత,మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహులు,పట్టణ గౌరవ అధ్యక్షులు చంద్రకాంత్‌రెడ్డి,పట్టణ అధ్యక్షులు దేవా,కౌన్సిలర్ ఫయాజ్,23వ వార్డు ఇంచార్జ మాధవరెడ్డి,కౌన్సిలర్ చలపతి,వైకాపా నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## నేడు శ్రీశైలానికి నారా లోకేష్ రాక..

: కుటుంబ సమేతంగా బ్రహ్మారాంభిక, మల్లికార్జునస్వామి దర్శనం
: అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిన తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ



**ఆత్మకూరు జనవరి31, ప్రభాతవార్త:** తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఆంధ్రప్రదేశ్ మాజీ మంత్రి యువ నాయకులు నారా లోకేష్ నేడు నంద్యాల జిల్లా శ్రీశైలానికి కుటుంబ సమేతంగా వస్తున్నారని నియోజ కవర్గ ఇంచార్జీ మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి బుదవారం ఆత్మ కూరు పట్టణంలో మీడియా సమావేశంలో తెలియజేశారు. శ్రీశైలంలో వెలసిన దేశంలోనే జ్యోతిర్లింగాలలో ఒకటైన బ్రహ్మారాంభిక, మల్లికార్జునస్వామి ఆశీస్సుల కోసం కుటుంబ సమేతంగా వస్తున్నట్లు తెలిపారు. గత నెలలో డిసెంబర్ 5వతేదిన మాజీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబునాయుడు పర్యటన తుపాను కారణంగా రద్దు అయిన విషయం అందరికి తెలసిందేనని తెలిపారు. నారా లోకేష్ రాకతో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో అన్ని ఏర్పాట్లు పూర్తి చేయడం జరిగిందని వివరించారు. ముఖ్య అతిధులను ఆహ్వానించేందుకు శ్రీశైలం దేవస్థానం అధికారులు సంప్రదాయంగా ఆహ్వానం పలికేందుకు అన్ని ఏర్పాట్లు సిద్ధం చేశామని తెలిపారు.



## మంత్రి గారూ.. ఇదెక్కడి చోద్యం సారూ..!

: ప్యాపిలి బస్టాండులో మరుగుదొడ్లకు వీడని తాళాలు
: బస్టాండులో మరమ్మత్తులు చేసి ఏమి లాభం
: ఇబ్బందులు పడుతున్న ప్రయాణికులు..



**ప్యాపిలి జనవరి31ప్రభాతవార్త :** రాష్ట్ర ఆర్థికశాఖ మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గంలో ప్రజలకు కనీస సౌకర్యాలు ఏర్పాటులో అధికారుల నిర్లక్ష్యం కొట్టొచ్చినట్లు కనిపిస్తోంది. బస్సు లలో ప్రయాణించే ప్రయాణికుల కోసం బస్టాండులలో మెరుగైన సౌకర్యాలను కల్పిస్తున్నామని ఆర్టీసి అధికారులు ఊదర గొడుతున్నారు. ఆచరణలో మాత్రం ఏమి చేయడం లేదన్నది జగమెరిగిన నగ్నసత్యం. నియోజకవర్గంలో కీలకమైన ప్యాపిలి లోని కొత్తబస్టాండులో అక్షరాల 67 లక్షల రూపాయలతో చేసిన మరమ్మ త్తులను స్వయంగా ఆర్థికశాఖ మంత్రి బుగ్గన ప్రారంబి ంచినప్పటికి ప్రయాణికలకకు మాత్రం ఇబ్బందులు తప్పడం లేదు. మరమ్మత్తు పనులపై మంత్రి బుగ్గన అగ్రహం వ్యక్తంచేస్తూ పనులను వారం రోజులల్లో పూర్తిచేయాలని కంట్రాక్టరుకు ఇచ్చిన ఆదేశాలు బేఖాతరుగా మారాయి. ఇప్పటి వరకు మరుగుదొడ్డకు డ్రైనేజిలను ఏర్పాటు చేయలేదు. దీనితో డ్రైనేజు లేకపోవడం వల్ల మరుగుదొడ్డకు పది రోజుల నుండి అధికారులు తాళాలు వేశారు. దీనితో నిర్మించిన మరుగుదొడ్లు ఉత్సవ విగ్రహలుగా దర్శన మిస్తున్నాయి. ఇంత మాత్రం దానికి లక్షలాది రూపాయలను ఎందుకు ఖర్చు పెట్టినట్లని ప్రజలు నిలదీస్తున్నారు. ప్రయాణికులు చెత్తను వేయడానికి అవసరమైన చెత్తకుండీలు లేక పోవడం శోచనీయం. దీనితో ప్రయాణికులు ఎక్కడబడితే అక్కడ చెత్త వేయడంతో బస్టాండు ప్రాంతం చెత్తకుప్పగా మారి దుర్గంధానికి సజీవ సాక్షంగా మారిందని చెపుతున్నారు. మరుగుదొడ్ల లేక పదిరోజుల నుండి ప్రయాణికులు ఇబ్బందులు పడుతుంటే అధికారులు మాత్రం తమకు సంబంధం లేదనే విధంగా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తూ చోద్యం చూస్తున్నారని ప్రయాణికులు మండి పడుతున్నారు. ఆర్థికశాఖ మంత్రి బుగ్గన ఇలాఖాలో ఇదెక్కడి చోద్యమని ప్రజలు చమత్కరిస్తున్నారు. ముఖ్యంగా మరుగుదోడ్లు లేక మహిళలు కాలకృత్యాలు తీర్చుకోవడం కోసం అవస్థలు పడుతున్నారు. ఇప్పటికైన ఆర్టీసి అధికారులు స్పందించి కొత్తబస్టాండులో నిర్మించిన మరుగుదోడ్లను ప్రయాణికులకు అందుబాటులోకి తీసుకుని రావాలని ప్రజలు కోరారు.

## 59 కిలోల వెండి వస్తువులు సీజ్..



**కర్నూలు, జనవరి 31, ప్రభాతవార్త :** కర్నూలు నగరంలోని బళ్లారి చౌరస్తాలో ఒక వ్యక్తి నుంచి బిల్లులు లేని 59 కిలోల వెండి వస్తువులను పోలీసులు సీజ్ చేశారు. తమిళనాడుకు చెందిన స్వర్ణకారులు వెండి ఆభరణాలు తయారు చేసుకుని కర్నూలు, నంద్యాల ప్రాంతంలోని బంగారు దుకాణాలకు హోల్‌సేల్ ధరలలో అమ్ముతుంటారు. అలా వచ్చిన వ్యక్తిని పట్టుకుని అతని వద్ద బిల్లులు లేని కారణంగా జీరో బిజినెస్ చేస్తున్నట్లు కేసు నమోదు చేశారు. మంగళవారం ఉదయం 6గంటల సమయంలో ప్రైవేటు ట్రావెల్ బస్సు నుండి జె. సతీష్ జగదీష్ రెండు బ్యాగులతో దిగి ఆటో కోసం ఎదురు చూస్తుండగా, ముందస్తు సమాచారం మేరకు నాలుగవ పట్టణ సీఐ పి శంకరయ్య బృందం అక్కడకు చేరుకున్నారు. పోలీసులను చూసి ఆ వ్యక్తి పారిపోతుండగా పోలీసులు ఆపి పట్టుకొని, అతని వద్ద ఉన్న రెండు బ్యాగ్లని తెరచి చూడగా అందులో 9 ప్లాస్టిక్ కవర్లలో వెండి కాళ్ల పట్టీలు ఉన్నట్లు గుర్తించారు. అతనిని విచారించగా తాను శేవపేట్ టౌన్, తమిళనాడు రాష్ట్రంకు చెందినవాడనని తెలిపాడు. తాము సేలంలో వెండి బిస్కెట్ లను తక్కువ రేట్ లకు కొని వాటిని ఆభరణాలుగా తయారు చేసి కర్నూలు, నంద్యాల జిల్లాలలో బంగారు షాపుల ఓనర్ల కు ఆర్డర్‌ల ప్రకారం సప్లయి చేస్తామని చెప్పాడు. అదే క్రమంలో కర్నూలు టౌన్‌లోని బంగారు షాప్ లకు 58.565 కేజీల వెండి కాళ్ళ పట్టిలను బంగారు షాప్ లకు సప్లయి చేస్తున్నానని వివరించాడు. అ వ్యక్తి దగ్గర ఉన్న రెండు బ్యాగ్ లను పరిశీలించగా అందులో 09 ప్లాస్టిక్ కవర్లలో వెండి కాళ్ళ పట్టీలు 58. కేజీల 565 గ్రాములు ఉన్నట్లు గుర్తించారు. వీటి విలువ సుమారు రూ. 44.33లక్షలు ఉంటుందన్నారు. ఈ వెండి కి సంబంధించి ఎలాంటి ఏ బిల్లులు లేనందున వెండి ఆభరణాలను సీజ్ చేసి, అరెస్టు చేసినట్లు నాలుగు పట్టణం సీఐ శంకరయ్య తెలిపారు.

## హెల్త్‌సెంటర్, రైతుభరోసా కేంద్రం,రోడ్డును ప్రారంభించిన ఎమ్మెల్యే

**పత్తికొండ, జనవరి31, ప్రభాతవార్త:** పత్తికొండ మండలంలోని హోసూరు గ్రామంలో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్,రైతు భరోసా కేంద్రం,సీసీ రోడ్డును ఎమ్మెల్యే శ్రీదేవి బుధవారం ప్రారంభించారు. కార్యక్రమంలో భాగంగా రూ. 7.20కోట్లతో నిర్మించిన హోసూరు -మొలగవెల్లి రోడ్డు, రూ. 41.60లక్షలతో నూతనంగా నిర్మించిన హెల్త్ సెంటర్, రూ. 48లక్షలతో నూతనంగా నిర్మించిన రెండు రైతుభరోసా కేంద్రాలు, రూ. 74లక్షలతో జీలజీవన్ మిషన్ కింద ఇంటింటికి కుళాయి కనెక్షన్లు, 60వేల లీటర్ల సామర్థ్యం గల మంచి నీటి ట్యాంక్‌ను ఎమ్మెల్యే శ్రీదేవి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అభివృద్ధి కోసం వైసీపీ ప్రభుత్వం కట్టుబడి పనిచేస్తుందని ఆమె పేర్కొన్నారు. వైసీపీ పాలనలో కులాలకు, మతాలకు అతీతంగా ప్రజలకు సంక్షేమ ఫలాలు అందిస్తున్నామని తెలియజేశారు. ప్రతినెల 1వ తేదిన అవ్వాతాతలకు వారి ఇంటి దగ్గరకు పింఛన్లు అందించేందుకు వాలంటరీ వ్యవస్థను తీసుకువచ్చారని ఆమె తెలిపారు. సంక్షేమంతోపాటు వైసీపీ ప్రభుత్వం అభివృద్ధిని కూడా పరుగులు పెట్టిస్తుందని ఆమె అన్నారు. ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు అసత్య ఆరోపణలు చేస్తున్నాయని ఆమె విమర్శించారు. అలాగే గ్రామంలో అప్పులబాధతో ఆత్మహత్య చేసుకున్న రైతు తిక్కన్న కుటుంబ సభ్యులకు రూ. 7లక్షల చెక్కును ఎమ్మెల్యే అందజేశారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి నారాయణదాస్, వక్ఫ్‌బోర్డు డైరెక్టర్ సిఎండి హుస్సేన్, బనగాని శ్రీనివాసులు, బళ్లారి మోహన్ కృష్ణ, ఎంపిటిసి-2 నెట్టేకల్, కేశప్ప, పత్తికొండ ఎంపిటిసి నీలకంఠ, సర్పంచ్‌లు, ప్రజా ప్రతినిధులు, వైసీపీ మండల కన్వీనర్ కారం నాగరాజు, గాంధీరెడ్డి, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, అధికారులు పాల్గొన్నారు.

## డివైడర్‌ను డీకోన్న లారీ.. డ్రైవర్ మృతి

**ప్యాపిలి జనవరి31ప్రభాతవార్త :** మండల పరిధిలని పోదొడ్డి గ్రామ సమీపంలో లారీ డివైడర్‌ను డీకోని పల్టీపడిన ప్రమాదంలో బుధవారం లారీ డ్రైవర్ అంజాద్‌బాష(52) మృతి చెందారు. హైదరాబాద్ నుండి అనంతపురంకు ఇనుపకడ్డీల లోడుతో వెళ్ళుతుండగా పోదొడ్డి వద్ద లారీ అదుపు తప్పి డివైడర్‌ను డీకోని పల్టీ కోట్టిందని, ఈ ప్రమాదంలో అంజాద్‌బాష ప్రమాదస్థలంలోనే మృతి చెందారని, మృతుని భార్య మూమూదా ఉందని పోలీసులు తెలిపారు. పోస్టుమార్టం నిమిత్తం మృతదేహన్ని డోన్ ప్రభుత్వాసుపత్రికి తరలించారు. మృతుని కుటుంబ సభ్యుల పిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు.



## మెరికల్ లాంటి క్రీడాకారులను ప్రోత్సహించడమే.. ముఖ్యమంత్రి లక్ష్యం

- ఆట్టహాసంగా ప్రారంభమైన జిల్లాస్థాయి ఆడుదాం ఆంధ్ర పోటీలు
- మేయర్ బి వై రామయ్య, జేసీ నారపురెడ్డి మౌర్య



**కర్నూలు న్యూసిటీ, జనవరి 31, ప్రభాతవార్త:** మెరికల్ లాంటి యువ క్రీడాకారులను ప్రోత్స హించడమే ముఖ్యమంత్రి వైయస్ జగన్ మోహన్‌రెడ్డి లక్ష్యమని కర్నూలు నగర మేయర్ బి వై రామయ్య, జాయింట్ కలెక్టరు నారపురెడ్డి మౌర్య అన్నారు. బుధవారం జిల్లా క్రీడాశాఖ అధ్వర్యంలో నగరంలోని అవుట్‌డోర్ స్టేడియం నందు ఆడుదాం ఆంధ్ర జిల్లాస్థాయి క్రీడా పోటీలను డిప్యూటి మేయర్ సిద్దారెడ్డి రేణుక, జడ్పీ సిఈఓ నాసరరెడ్డి, కెఎంసి అదనపు కమిషనర్ రామలింగేశ్వర్, జిల్లా యువజనశాఖ సిఈఓ రమణ ఆడుదాం ఆంధ్ర పోటీల జిల్లా బ్రాండ్ అంబాసిడర్ షేక్ జఫ్రిన్, డిఎస్‌డిఒ శ్రీనివాసరావుతో కలిసి జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈసందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రతిభగల క్రీడాకారులను ప్రోత్సహించడం కోసం సిఎం జగన్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టి భారీ అభ్యున్నతికి కృషిచేస్తున్నారన్నారు. నియోజకవర్గ స్థాయిలో గెలుపొందిన క్రీడాకారులకు సైతం నగదు బహుమతి నుంచి వారిని ప్రోత్సహిస్తున్నార న్నారు. అనంతరం జేసి నారపురెడ్డి మౌర్య మాట్లాడుతూ గ్రామీణస్థాయి నుంచి క్రీడాకారులను ప్రోత్సహించేందుకు జిల్లా అధికారులు చేసిన కృషి వెలకట్టలేనిదన్నారు. క్రీడాస్ఫూర్తితో కర్నూలు క్రీడాకారులు రాణించే పతకాలే లక్ష్యంగా ముందుకు సాగాలన్నారు. అనంతరం క్రికెట్ ఆడి అతిధులు క్రీడాకారులను ఉత్సాహపరిచారు.

# ఎవరు వచ్చినా.. ఒకే..!

(మొదటి పేజీ తరువాయి ) :
నిర్ణయం తీసుకుందని, ఇందులో ఎలాంటి మార్పులు, చేర్పులకు అవకాశమే లేదన్నారు. పార్టీ తరుపున ఆయా స్థానాల్లో సర్వే నిర్వహించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగింద న్నారు. అదేవిధంగా నియోజకవర్గంలో వైసీపీ పనితీరు పట్ల కూడా ఆయన తన అభిప్రాయాన్ని వెల్లడించారు. ఏపీ క్రీడా ప్రాధికార సంస్థ చైర్మన్ బైరెడ్డి సిద్దార్థరెడ్డి పనితీరు తన సొంత పార్టీ వారిని అడిగితే వారే వెల్లడిస్తారన్నారు. వైసీపీ అధికారంలోకి వచ్చాక నియోజకవర్గంలో సిద్దార్థరెడ్డి ఎంత అభివృద్ధి చేశాడు, ఫోన్ చేస్తే ఎంతవరకు రిసీవ్ చేసుకున్నాడో అనేది మనం వెల్లడించాల్సిన అవసరం లేదన్నారు. అభివృద్ధి అనేది తెలుగుదేశం పార్టీ చేసిందే తప్ప, వైసీపీ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశారో ఆ పార్టీ నాయకులే వెల్లడించాలన్నారు. ముఖ్యంగా మున్సిపాలిటీ పనితీరు ఆ పార్టీ కౌన్సిలర్లకే బాగా తెలుసన్నారు. మిడుతూరు మండలానికే కాదు, నియోజకవర్గంలోని అవసరమయ్యే మండలాలకు కూడా తెలుగుదేశం పార్టీ అధికారంలోకి రాగానే సాగునీరు అందించేందుకు తాము సిద్ధంగా ఉన్నామన్నారు. గత ఎన్నికల్లో వైసీపీ అధినేత జగన్మోహన్‌రెడ్డి ఒక్క ఛాన్స్ ఇవ్వండని కోరడంతో రాష్ట్రం మొత్తం మీద రెడ్డి సామాజిక వర్గం వైయస్.రాజశేఖరరెడ్డిని దృష్టిలో పెట్టుకుని ఆ పార్టీ విజయం కోసం పని చేశారని, అయితే ఈ ఐదేళ్ల జగన్ పాలన చూశాక, అదే రెడ్డి సామాజిక వర్గం ఆయన పనితీరును విమర్శిస్తున్నారన్నారు. పల్లెల్లో ప్రజలకు ఇచ్చిన హామీలు నెరవేర్చకపోవడంతో ఆ పార్టీ నాయకులు గ్రామాల్లో తలెత్తుకోలేని పరిస్థితి ఉందన్నారు. పథకాలు అమలు పరుస్తున్న తీరు పట్ల కూడా ప్రజలు తీవ్ర అసంతృప్తితో ఉన్నారని, అందుకు కారణం ఏమంటే లబ్దిదారులకు ఏదీ పూర్తి స్థాయిలో అమలు చేయలేని పరిస్థితి నెలకొందన్నారు. ఒక సంవత్సరం ఒక కుటుంబానికి ఒక పథకం అమలు జరిగితే, మరుసటి సంవత్సరం అదే పథకం ఆ కుటుంబానికి దక్కడం లేదన్నారు. పొంతనలేని కారణాలు, సాకులు చూపుతూ లబ్దిదారుల జాబితాలో అర్హుల పేర్లు మాయం చేసిన ఘనత వైసీపీకే దక్కిందన్నారు. తమకు ప్రభుత్వ పథకం ఎందుకు అందడం లేదని ప్రజలు ఆ పార్టీ నాయకులను ప్రశ్నిస్తే ఎందుకు తొలగించారనేది తమకే తెలియదని, వాలంటీర్లను సంప్రదించమని చెబుతున్నారని ప్రజలు వాపోతున్నారన్నారు. అభివృద్ధే ధ్యేయంగా అహర్నిశలు పని చేసిన తెలుగుదేశం జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబునాయుడును మరోసారి సీఎం చేసేందుకు రాష్ట్ర ప్రజలు ఎదురు చూస్తున్నారని మాండ్ర వెల్లడించారు.

## గౌండా లాలను పరామర్శించిన మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి



**బనగానపల్లెరూరల్, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని ఈద్గానగర్‌కు చెందిన టీడీపీ సీనియర్ కార్యకర్త గౌండా లాలను బనగానపల్లె గ్రామ పంచాయతీ మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి పరామర్శించారు. ఈ మేరకు లాల ఇటీవలే గుండె ఆపరేషన్ చేయించుకుని ఇంటి వద్ద విశ్రాంతి తీసుకుంటున్నారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ సర్పంచ్ బీసీ రాజారెడ్డి లాల నివాసం వద్దకు వెళ్లి పరామర్శించడంతోపాటు ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆరోగ్యం పై శ్రద్ధ వహించాలని అలాగే విశ్రాంతి తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పట్టణ ఉపసర్పంచ్ బురానుద్దీన్, బనగానపల్లె నియోజకవర్గ ముస్లిం మైనార్టీ అధ్యక్షులు రాయలసీమ సలాం, టిప్‌టాప్ కలాం, టీడీపీ పట్టణ అధ్యక్షులు దూదేకుల ఖాసీంబాబు, వెల్‌కం ఫోటోస్టూడియో అల్తాఫ్, నుసి విష్ణువర్ధన్‌రెడ్డి, అహమ్మద్ హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

## వైసీపీ ప్రభుత్వంలో అన్ని కులాలకు మతాలకు ప్రాధాన్యత

(మొదటి పేజీ తరువాయి ) :
నిర్మించడం జరిగిందని త్వరలోనే ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించడం జరుగుతుందన్నారు. ఈ మేరకు బనగానపల్లె పట్టణంలో 6వ వార్డు మెంబర్‌గా కె.సురేష్, బుక్కీపర్లుగా, పాతపాడు అంగన్‌వాడీ టీచర్‌గా వలంటీర్లు, కొలిమిగుండ్ల మండలం కనకాద్రిపల్లె మాజీ సర్పంచ్ దస్తగిరికి అవకాశం ఇవ్వడం జరిగిందని ఆయన పేర్కొన్నారు. బనగానపల్లె నియోజకవర్గ కుమ్మరి శాలివాహన అధ్యక్షులు కుమ్మరి సురేష్ తన సంఘంలో ఎవరికి ఏ అవసరం వచ్చినా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి దృష్టికి తీసుకువెళ్లి వారి సమస్యలను పరిష్కరిస్తున్నారని తెలిపారు. నియోజకవర్గంలోని కుమ్మరి శాలివాహన సోదర సోదరీమణులు వచ్చే ఎన్నికల్లో వైఎస్సార్‌సీపీకి ఓటువేసి అఖండ మెజార్టీతో గెలిపించాలని ఆయన కోరారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గ కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం అధ్యక్షులు కుమ్మరి సురేష్ బాబు, బనగానపల్లె గ్రామ పంచాయతీ ఈవో ఖలీల్ బాషా, యాగంటి దేవస్థానం పాలక మండలి చైర్మన్ తోట బుచ్చిరెడ్డి, వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్, ఆర్యవైశ్య సంఘం నాయకులు ఎస్ఎస్ఎం, గుండా రవికుమార్, రవీంద్ర విద్యాసంస్థ అధినేత గూడూరు పుల్లయ్య, బనగానపల్లె నియోజకవర్గం కుమ్మరి శాలివాహన సంక్షేమ సంఘం ప్రధాన కార్యదర్శి శివరామ దస్తగిరి, నంద్యాల జిల్లా అధ్యక్షులు మద్దయ్య, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, ప్రధాన కార్యదర్శి బలరామ్, బనగానపల్లె నియోజకవర్గ గౌరవ సలహాదారులు బాబయ్య, నాగరాజు, కనకాద్రిపల్లె మాజీ సర్పంచ్ డాక్టర్ దస్తగిరి, కొలిమిగుండ్ల మండల అధ్యక్షులు నాగభూషణం, కోవెలకుంట్ల మండల అధ్య క్షులు జ్యోతీశ్వరులు, అవుకు మండల అధ్యక్షులు రఘురాముడు, బనగానపల్లె నియోజకవర్గ ఉపాధ్యక్షులు మహేష్ బాబు, ఎమ్మెల్యే వ్యక్తిగత కార్యదర్శి కుమ్మరి శివయ్య, వెంకటసుబ్బయ్య, చిన్నయ్య, జీఎం నజీర్, భానుముక్కల సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, సూరా కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

## డిఎస్సీ ప్రకటించినా నిరుద్యోగులు జగన్‌ను నమ్మరు

- ఏఐవైఎఫ్



**కర్నూలు విద్య, జనవరి 31, ప్రభాతవార్త:** ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అధికారంలోకి వచ్చి నాలుగున్నర సంవత్సరాలు పూర్తి అయిన కూడ డిఎస్సీ గురించి ఎక్కడా మాట్లాడని ముఖ్యమంత్రి తీరా ఎన్నికల్లో యువత ఆగ్రహంతో ఉన్నారని తెలుసుకున్న సిఎం ఇప్పటికిప్పుడు డిఎస్సీ నోటిఫికేషన్ విడుదల చేస్తే జగన్‌మోహన్‌రెడ్డిని నమ్మే పరిస్థితుల్లో నిరుద్యోగులు, యువత లేరని ఖచ్చితంగా రాబోయే ఎన్నికల్లో జగన్‌మోహన్‌రెడ్డిని ఓడిస్తారని ఏఐవైఎఫ్ జిల్లా సహాయ కార్యదర్శి శ్రీరాములు గౌడ్ అన్నారు. ప్రతి ఏడాది డిఎస్సీ నోటిఫికేషన్ ఇస్తామని చెప్పి అధికారంలోకి వచ్చి నాలుగుసంవత్సరాలు అయినా డిఎస్సీలు విడుదల చేయకుండా ఇప్పుడు హడావిడిగా 30 వేల పోస్టులు ఖాళీగా ఉంటే కంటితుడుపుగా 6 వేల పోస్టులు విడుదల చేయడం ఎన్నికల జిమ్మిక్కు అని ఇప్పుడు ప్రకటించిన డిఎస్సీకి కూడ కేవలం 40 రోజుల సమయం ఉందని 40 రోజుల్లో డిఎస్సీ నోటిఫికేషన్ ఎలా పూర్తిచేస్తారని ఇది ఖచ్చితంగా యువతను పక్కదారి పట్టించడమేనని నిరుద్యోగులను మరోసారి నట్టెట ముంచడమేనని పేర్కొన్నారు.

## అప్రెంటీస్ విధానాన్ని పున:రుద్ధరించే నిర్ణయాన్ని వెనక్కి తీసుకోవాలి

- ఎస్టీయూ నాయకుల డిమాండ్



**ఆదోనిలీగల్, జనవరి31, ప్రభాతవార్త,** ఎన్నో ఉద్యమాల ద్వారా సాధించుకున్న అప్రెంటీస్ విధానం రద్దును ఈ ప్రభుత్వం ప్రస్తుత డీయస్సీలో పున:రుద్ధరించే నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలని ఎస్టీయూ రాష్ట్ర కౌన్సిలర్, రాష్ట్ర సోషల్ మీడియా కన్వీనర్ జి.వీరచంద్రయాదవ్, జిల్లా ఉపాధ్యక్షులు వి.రమేష్‌నాయుడు అన్నారు. ఈ మేరకు బుధవారం వారు స్థానిక ఆర్ఆర్ లేబర్ కాలనీ మున్సిపల్ ఉన్నత పాఠశాలలో మాట్లాడారు. 1982లో ప్రవేశపెట్టిన స్పెషల్ టీచర్స్ పద్ధతిని తొలగించుకోవడానికి 1996 వరకు పోరాటం చేయడం వల్ల 1996లో అప్రెంటీస్ రావడం జరిగిందన్నారు. ఈ అప్రెంటీస్ విధానాన్ని రద్దు చేసుకోవడానికి 1996 నుంచి 2011 వరకు నిరంతరం పోరాటం చేయడం వల్ల 2011 సెప్టెంబర్ 3, 4, 5 తేదీల్లో అప్పటి ఎస్టీయూ రాష్ట్ర అధ్యక్షులు కత్తి నరసింహారెడ్డి ఆమరణ నిరాహారదీక్ష చేయడంతో అనేక ఎస్టీయూ ఉద్యమాల ఫలితంగా 2012 డీయస్సీలోనూ అప్రెంటీస్‌ను రద్దు చేస్తూ ఎంపిక అయిన ఉపాధ్యాయులకు ఫుల్ స్కేల్ పే ఇస్తూ నోటిఫికేషనన ఇవ్వడం జరిగిందన్నారు. కావునా రాష్ట్ర ప్రభుత్వం పాలన విధానంలో రివర్స్ పాలనకు ఈ అప్రెంటీస్ విధానాన్ని మరలా పున: ప్రవేశపెట్టడం విడ్డూరంగా ఉందన్నారు. వెంటనే దీనిని ఉపసంహరించుకోవాలన్నారు. లేనిపక్షంలో పెద్ద ఎత్తున ఆందోళనలకు పూనుకుంటామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఎస్టీయూ నాయకులు గురురాజ, గంగనాయక్, రాముడు, నగేష్, అయ్యారాజు, శ్రీరాములు, పద్మావతమ్మ, ప్రమీలమ్మ తదితరులు పాల్గొన్ననరు.

## బాలికలు అన్ని రంగాల్లో రాణించాలి

; జడ్జి ఏవీఎస్ శ్రీవల్లి

**ఆదోనిలీగల్, జనవరి31, ప్రభాతవార్త;** రాష్ట్ర న్యాయ సేవాధికార సంస్థ వారి ఆదేశాల మేరకు బుధవారం మండల న్యాయసేవాధికార సంస్థ వారు ఆదోని పట్టణంలోని అనాథ బాలల ఆశ్రమంలో ప్రపంచ వీధి బాలల దినోత్సవాన్ని పురస్కరించుకని అనాథ పిల్లల ఆశ్రమంలోచిన్న పిల్లలకు అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సెకండ్ అడిషనల్ జూనియర్ సివల్ జడ్జి కుమారి ఏవీఎస్ శ్రీవల్లి పాల్గొని మాట్లాడారు. బాలికలు అన్ని రంగాల్లో రాణించాలన్నారు. చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని, హక్కుల గురించి తెలుసుకోవాలని సూచించారు. చదువుతోనే ఉజ్వల భవిష్యత్ సాధ్యమని, బాగా చదువుకుని ఉన్నత శిఖరాలు అధిరోహించాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అడ్వకేట్స్ సి.ఆనంద్, సీనియర్ న్యాయవాది హెచ్.శివకుమారస్వామి, బాలకృష్ణ, అసిస్టెంట్ లేబర్ ఆఫీసర్ సురేందర్ తదితరులు పాల్గొన్నారు.



## ఒకటే ప్లాటు.. రెండు పట్టాలు..!

**పత్తికొండ, జనవరి 31, ప్రభాతవార్త :** పట్టణంలో జగన్ ప్రవేశపెట్టినటువంటి జగనన్న కాలనీలో 616స.నంలో ఒక్క ప్లాట్‌కు రెండు పట్టాలు వచ్చాయని లబ్దిదారులు వాపోతున్నారు. ప్లాట్ నంబర్ 47సరోజభాయ్‌కు కేటాయించిన ప్లాటు ఇంకొకరికి బోయ నాగలక్ష్మికి పట్టా ఉంది దీతో 47ప్లాట్‌లో నాగలక్ష్మి నిర్మాణం చేపట్టింది. సరోజభాయ్ ఆన్‌లైన్ పట్టాల ఉండడంతో గత 3నెలలుగా తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిరుగుతున్నా లబ్దిదారురాలికి స్థలం చూపిస్తామని కార్యాలయంలో పనిచేస్తున్న విఆర్ఓ సరోజభాయ్ ఆన్‌లైన్ పట్టాను ఎందుకంటే తహాశీల్దార్‌తో సంతకాలు పెట్టిస్తామని లేకపోతే మీ పట్టాను క్యాన్సిల్ చేస్తామని బెదిరింపులకు గురి చేశారు. ఆన్‌లైన్‌లో ఉన్న పట్టాకు మళ్లీ సంతకాలు పెట్టడం ఏమిటని పలువురు ఆశ్చర్యపోతున్నారు. ఒక్కసారి పట్టా జారీ చేసిన తర్వాత మళ్లీ ఎలా మారుస్తారని ఇది ప్రశ్నార్థకంగా మారిందని పలువురు చర్చించుకుంటున్నారు. లబ్దిదారులను తహాశీల్దార్ కార్యాలయం చుట్టూ తిప్పుకుంటున్నారు తప్ప ఆ లబ్దిదారులకు స్థలం కూడా చూపించలేకపోయారన్నారు. జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్రవ్యాప్తంగా పేద, బడుగు, బలహీన వర్గాల వారికి ఎంతో ప్రతిష్టాత్మకంగా జగనన్న కాలనీలు ఏర్పాటు చేస్తే కొంతమంది అధికారుల నిర్లక్ష్యం కారణంగా ఆ కాలనీలు ఎలా అభివృద్ధి జరుగుతాయని ప్రజలు గుసగుసలాడుతున్నారు. రాష్ట్రవ్యాప్తంగా 30లక్షల జగనన్న కాలనీల్లో పట్టాలు పంపిణీ చేస్తే పత్తికొండలో మాత్రం జగనన్న కాలనీలో మాయాజాలంగా కాలనీలు ఏర్పడ్డాయని వాపోతున్నారు. పేదప్రజలు ఇళ్ల నిర్మాణానికి ముందుకు వస్తున్నా అధికారులే కాలనీలో అభివృద్ధి చెందకూడదని లబ్దిదారుల మధ్య గొడవలు సృష్టించేందుకు ప్రయత్నం చేస్తున్నారన్నారు. ఒక్క ప్లాట్ మీద రెండు పట్టాలు ఎలా వస్తాయో అర్థం కాని పరిస్థితిలో ఉన్నారు. రెవెన్యూ అధికారులకు చేతులు తడిపితే లేఔట్లలోనే మార్పులు చేస్తారని దీంతో లబ్దిదారులు ఇబ్బందులకు గురవుతున్నారు. డివిజన్‌లోనే ఇలా ఉంటే మండలాలు, గ్రామాల్లో ఎలా ఉంటుందన్నారు. ఇలాంటి అధికారులపై సమగ్ర విచారణ చేపట్టి చర్యలు తీసుకోవాలని లబ్దిదారులు కోరుతున్నారు.

## నష్టపోయిన రైతులను తక్షణమే ఆదుకోవాలి



**పెద్దకడబూరు, జనవరి 31, ప్రభాతవార్త:** మండల కేంద్రమైన పెద్దకడబూరు గ్రామానికి చెందిన దాసరి శ్రీనివాసులు అనేరైతు 3 ఎకరాల్లో వాటర్ మిలన్ పంటను సాగుచేయడంతో నకిలీ విత్తనాలు అంటగట్టడం వలన రైతు తీవ్రంగా నష్టపోయాడని తక్షణమే ప్రభుత్వం ఎకరాకు రూ.50వేలు పరిహారం చెల్లించి రైతును ఆదుకోవాలని టిడిపి రైతు అధికార ప్రతినిధి నరవ రమాకాంత్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక టిడిపి నాయకులతో కలిసి నష్టపోయిన రైతు పొలాన్ని పరిశీలించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సిఎం జగన్ పాలనలో రైతులు తీవ్రంగా నష్టపోయారని సరైన పంటలు పండక ఊళ్ళను వదిలే పరిస్థితి వచ్చిందన్నారు. శ్రీనివాసులు అనేరైతు రూ.వేలాది పెట్టుబడి పెట్టి 90 రోజులైనా ప ంట చేతికి రాకపోవడంతో నకిలీ విత్తనాల వలన తీవ్రంగా నష్టపోయాడన్నారు. రైతులకు ధరన స్థిరీకరణ, ప్రకృతి వైపరిత్యాల నిధి ఏరాటు చేస్తామని చెప్పిన జగన్ నాలుగున్నరేళ్ళు అయినా రైతులను ఆదుకోలేదన్నారు. రైతును ఆదుకోకపోతే టిడిపి ఆధ్వర్యంలో పెద్దఎత్తున ఆందోళన చేపడతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఆంజనేయులు, నరసన్న, బొగ్గుల హనుమంతు, బాబు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.

## బదిలీ అయిన ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌కు ఘనంగా సన్మానం చేసిన

- ఎంపీపీ నసురుద్దీన్

**గోనెగండ్ల జనవరి 31 ప్రభాతవార్త :** మండల కేంద్రమైన గోనెగండ్లలోని స్థానిక ఎంపీడీవో కార్యాలయం నందు బుధవారం ఆత్మీయ వీడ్కోలు సభలో బదిలీపై వెళ్తున్న ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్‌ను మండల ఎంపీపీ నసురుద్దీన్, ఈవోపీఆర్‌డీ నాగేష్, బాబు, ఎంపీవో మహమ్మద్‌భాష, ఇసి ఉస్మాన్‌బాష, పంచాయతీ కార్యదర్శులు, సచివాలయ సిబ్బంది, ఉపాధిహామీ సిబ్బంది, వైకాపా నాయకులు, టి.బందెనవాజ్, పత్రిక విలేకర్లు శాలువా కప్పి పూలమాలలు వేసి ఘనంగా వీడ్కోలు పలికారు. ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ అనంతపురం జిల్లా బదిలీ అయ్యారు. ఆయా శాఖల అధికారులు మాట్లాడుతూ ఎంపీడీవో ప్రవీణ్‌కుమార్ దగ్గరు పనిచేయడం చాల సంతోషంగా ఉంది అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో పలు శాఖల అధికారులు, వైకాపా నాయకులు, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## ఉచిత మందులు పంపిణీ

**పత్తికొండ, జనవరి 31, ప్రభాతవార్త :** ఇటీవల కాలంలో మొదలైన దీర్ఘకాలిక వ్యాధిగ్రస్తులకు ఉచిత మందుల సరఫరా కార్యక్రమంలో భాగంగా బుధవారం సర్పంచ్ ప్రవీణ చేతుల మీదుగా మందులు అందుకున్నారు. ఇందుకు గ్రామస్తులు సంతోషంతో జగనన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిహెచ్ఓ రాజేశ్వరి, ఏఎన్ఎం రుద్రమ్మ, ఆశాలు రేణుకమ్మ, ఆదిలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా ముగిసిన వైయస్ఆర్ అసరా సంబరాలు

- మున్సిపల్ కమిషనరు రమేష్‌బాబు



**ఆళ్లగడ్డ, జనవరి 31, ప్రభాతవార్త:** ఆళ్లగడ్డ పట్టణం మెప్మా అధ్వర్యంలో బుధవారం అహోబిలం రోడ్డు సచివాలయ పరిధిలోని సంఘాలకు వైయస్ఆర్ అసరా నాల్గవ విడత ముగింపు సంబరాలు మున్సిపల్ కమిషనరు ఎవి రమేష్‌బాబు అధ్యక్షతన నిర్వహించారు. ఈసందర్భంగా కమిషనరు మాట్లాడుతూ వైయస్ఆర్ అసరా యందు అక్రమాలకు చోటులేదని పథకం గురించి అవగాహన లేనివారికి పూర్తిగా తెలియజేయాలన్నారు. పట్టణం నందు వైయస్ఆర్ అసరా సంబరాలు సజావుగా నిర్వహించడం జరిగిందని వైయస్ఆర్ అసరా అర్హత గల సంఘాల వారి ఖాతాలకు ఫిబ్రవరి 5 లోపు జమజేయడం జరుగుతుందన్నారు. వైయస్ఆర్ అసరా ద్వారా వచ్చిన లబ్దిని జీవనోపాధుల పెంపుకొరకు ఉపయోగించుకోవాలన్నారు. అహోబిలం రోడ్డు సచివాలయం సంబంధించిన 84 సంఘాలకు రూ.57.93 లక్షల రూపాయాలు విడుదల చేశారు. అనంతరం పొదుపు మహిళలు కేక్ కట్‌చేసి ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి క్షీరాభిషేక ం చేశారు. ఈకార్యక్రమంలో శ్రీలక్ష్మీనరసింహస్వామి, పట్టణ సమాఖ్య ప్రసిడెంట్ బి నాగేశ్వరమ్మ, మెప్మా సిఎంఎం శోభా, సిఓలు వెంకటసుబ్బయ్య, చంద్ర విద్యాసాగర్, సమాఖ్య ఆర్పీలు, ఓబిలు, పొదుపు మహిళలు పాల్గొన్నారు.

## అప్రెంటీస్ విధాన నిర్ణయాన్ని పసంహరించుకోవాలి

- ఏపీటీఎఫ్ నాయకుల డిమాండ్



**గడివేముల, జనవరి31, ప్రభాతవార్త;** బుధవారం జరిగిన రాష్ట్ర కేబినెట్ సమావేశంలో నిర్ణయించిన విద్యారంగంలో అప్రెంటీస్ విధానం నిర్ణయాన్ని తక్షణమే ఉపసంహరించుకోవాలని ఏపీటీఎఫ్ రాష్ట్ర కార్యదర్శి నగిరి శ్రీనివాసులు, నంద్యాల జిల్లా కారయదర్శి ఆవుల మునిస్వామి రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం గడివేములలో జరిగిన ఏపీటీఎఫ్ సమావేశంలో వారు మాట్లాడుతూ రాష్ట్రంలో 1994 డీయస్సీ ద్వారా అప్రెంటీస్ విధానాన్ని ప్రవేశపెట్టారని, అయితే ఏపీటీఎఫ్ వ్యక్తిగతంగానూ, ఉమ్మడిగానూ ఉపాధ్యాయ సంఘాల సుదీర్ఘ పోరాటాల ద్వారా అప్రెంటీస్ విధానాన్ని 2012లో రద్దు చేయడం జరిగిందన్నారు. 1998 మరియు 2008 డీయస్సీల ద్వారా మినిమం టైం స్కేల్ (ఎంటీఎస్) ఉపాధ్యాయులకు రెగ్యులర్ ప్రాతిపదికన జీతాలు చెల్లించాలని ఏపీటీఎఫ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేస్తుంటే మళ్లీ ఉపాధ్యాయ నియామకాల్లో అప్రెంటీస్ విధానాన్ని ప్రవేశపెడుతూ రాష్ట్రమంత్రి మండలి నిర్ణయం తీసుకోవడం దురదృష్టకరమన్నారు. ఉపాధ్యాయుల ప్రయోజనాలను కాపాడడానికి ఏపీటీఎఫ్ రాష్ట్రవ్యాప్తంగా ఉద్యమాలు చేపట్టడానికి సిద్ధంగా ఉందన్నారు. కేంద్ర విద్యాశాఖ మంత్రి ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో 50 వేల ఉపాధ్యాయ పోస్టులు ఖళీగా ఉన్నాయని పార్లమెంటులో ప్రకటించడం జరిగిందని, అయితే రాష్ట్ర మంత్రి మండలి కేవలం 6,100 ఉపాధ్యాయ పోస్టులకు మాత్రమే డీయస్సీ నోటిఫిషన్ జారీ చేయడానికి ఆమోదం తెలపడం దురదృష్టకరమన్నారు. కేంద్ర ప్రభుత్వ గణాంకాల ప్రకారం 50 వేల ఉపాధ్యాయ ఖాళీలను రెగ్యులర్ ప్రాతిపదికన డీయస్సీ ద్వారా భర్తీ చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీటీఎఫ్ సీనియర్ నాయకులు ఎస్.మహబూబ్‌బాషా, నాగన్న, రాముడు, మండలశాఖ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు ఎల్.బాలస్వామి, మానపాటి రవి, జిల్లా నాయకులు ఎం.ప్రతాపరెడ్డి, చంద్రశేఖర ఆచారి, మల్లికార్జునయ్య, రాంపుల్లారెడ్డి, మారెన్న, నాగయ్య, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు.

## పట్టణంలో 2వ విడత జగనన్న ఆరోగ్య సురక్ష ప్రారంభం

: మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా



**ఆత్మకూరు జనవరి31, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి రాష్ట్ర ప్రజల ఆరోగ్య జాగ్రత్తలను దృష్టిలో ఉంచుకొని జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని రెండో విడత ప్రారంభించడం జరిగిందని ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ డాక్టర్ మారుఫ్ ఆసియా పేర్కొన్నారు. బుదవారం పట్టణంలోని పాత మున్సిపల్ కార్యాలయం ముందు ఏర్పాటు చేసిన జగనన్న ఆరోగ్య సురక్ష శిభిరంను సందర్శించారు. ప్రజలకు పంపిణి చేసే మందులు ఆరోగ్య జాగ్రత్తలపై వైద్యులను పలు విషయాలు అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో మున్సిపల్ చైర్మన్ మాట్లాడుతూ పట్టణంలోని 24వార్డుల పరిధిలో జరిగే జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాని సద్వినియోగం చేసుకునే విదంగా ప్రజలు ముందుకు రావాలని పిలుపు నిచ్చారు. సుదీర్ఘంగా వ్యాదులతో బాధపడుతున్న రోగులకు ఉచితంగా వైద్య పరీక్షలు నిర్వహించి మెరుగైన వైద్యసేవలు అందించే విదంగా వైసిపి ప్రభుత్వం ప్రజల వద్దకే పరిపాలన తీసుకోని వచ్చిందని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ పెనుకొండ శ్రీనివాసరావు, వైద్యాధికారులు సాజిత పిరోజ్, ఏఎన్ఎంలు ఆశా కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## అసరా తో జీవనోపాధి అవకాశాలు మెరుగుపరుచుకోవాలి



**నంద్యాల విద్య, జనవరి 31, ప్రభాతవార్త:** నంద్యాల పట్టణం నందు పేదరిక నిర్మూలన సంస్థ (మెప్మా)వారి అధ్వర్యంలో 37,31,40,21, 1వ వార్డుల యందు వైయస్ఆర్ అసరా 4వ విడత సంబరాలు ఘనంగా నిర్వహించారు. కార్యక్రమాలు సంబంధిత కౌన్సిలర్ అధ్యక్షతన నిర్వహించారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ సంబంధిత కౌన్సిలర్లు మాట్లాడుతూ జగనన్న ఇచ్చిన మాట మేరకు నాల్గవ విడత అసరా అమౌంట్ సంబంధిత సంఘాలకు విడుదల చేయడం జరిగిందన్నారు. మహిళా అభివృద్ధి ద్వారా మన కుటుంబ అభివృద్ధి జరుగుతుందని గట్టిన నమ్మిన వ్యక్తి మన ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి అన్నారు. ప్రభుత్వ పథకాల్లో మహిళలకు పెద్దపీట వేస్తు నామినేషన్ పోస్టుల్లో, నామినేటెడ్ పనులలో చట్టంచేసి 50 శాతం మహిళలకు కేటాయించిన ఘనత మన జగనన్నకు మాత్రమే సాధ్యమయిందన్నారు. మన ప్రభుత్వం దా ్వరా పొందే లబ్ధితో మీ జీవనోపాధులు మెరుగుపరుచుకొని తద్వారా కుటుంబ ఆదాయం పెంచుకోవాలన్నారు. ఈకార్యక్రమంలో వైస్ చైర్మన్ గంగిశెట్టి శ్రీధర్, రాష్ట్ర దృశ్య కలల డైరెక్టరు సునీత, వార్డు కౌన్సిలర్లు అనురాధ, సంజిద, వార్డు ఇంచార్జీలు అమృతరాజ్, మునయ్య, మెప్మా సిఎంఎం భాస్కర్‌రెడ్డి, టిఎంసి సుజాత, సిఓలు సరళాదేవి, శిరిష అదెమ్మ, సభిహా, ఆర్పీలు, సచివాలయ సిబ్బంది, పొదుపు మహిళలు పాల్గన్నారు.

## జీనియస్ గ్లోబుల్ స్కూల్ అనుమతులు రద్దు చేయాలి

**గోనెగండ్ల జనవరి 31 ప్రభాతవార్త**



మండల కేంద్రమైన గోనెగండ్లలో ఏర్పాటు చేసిన జీనియస్ గ్లోబుల్ స్కూల్ అనుమతులను రద్దు చేసి పాఠశాలను విద్యాశాఖ అధికారులు మూసివేయాలని రాయలసీమ పరిరక్షణ స్టూడెంట్ ఫెడరేషన్ రాష్ట్ర కార్యదర్శి షాహిన్‌ఆఫ్రిద్ ,రామలసీమ యూనైటెడ్ స్టూడెంట్ ఫెడరేషన్ జిల్లా అధ్యక్షుడు రఘునాథ్ డిమాండ్ చేశారు. బుధవారం పాఠశాల ఎదుట అరగంట పాటు నిరసన తెలిపారు. యాజమాన్యంకు వ్యతిరేఖంగా నినాధాలు చేశారు. పాఠశాల అక్రమంగా అనుమతులు ఇచ్చిన అప్పటి ఎంఈవో వినోద్‌కుమార్ చిత్రపటాలను దగ్ధం చేసి తమ నిరసలను తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీనియస్ గ్లోబుల్ స్కూల్ పెట్రోల్ బంకు గోడకు అనుకొని ఉన్నదని ఏదైనా అనుకోకుండా పెట్రోల్ బంక్‌లో ప్రమాదం జరిగితే పాఠశాలలో ఉన్న విద్యార్థులు అందరు దాదాపు 700 మంది తీవ్రమైన అగ్ని ప్రమాదానికి గురవుతారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. పాఠశాల యాజమాన్యం ఇచ్చిన ముడుపులు తీసుకొని అక్రమంగా అనుమతులు ఇచ్చారని వారన్నారు. జగనన్న విద్యాకానుక రవాణ ఖర్చులలో రూ.1.50లక్షలను స్వాహ చేసిన ఆరోపణలను ఎంఈవో వినోద్‌కుమార్ ఎదుర్కొటున్నారని ఆయన పై ఉన్నతాధికారులు చర్యలు తీసుకోకపోతే విద్యాశాఖ కమీషనర్ ప్రవీణ్ ప్రకాష్‌కు ఫిర్యాదు చేస్తామని వారన్నారు. ఈ నిరసన కార్యక్రమంలో నాయకులు కలాం, నాయుడు, తహీర్, పవన్, ఉదయ్, పాల్గొన్నారు.

## దివంగత కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటుబుల్ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు చేపడతాం

- ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి



**బనగానపల్లె, జనవరి31, ప్రభాతవార్త:** బనగానపల్లె పట్టణంలోని అవుకు మెట్ట వద్ద దివంగత కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో రూ.35లక్షలతో నూత నంగా నిర్మించిన ఇబాదాత్ ఖానా నూతన భవనాన్ని బనగానపల్లె ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి సతీమణి కాటసాని జయమ్మ వారి కుమారుడు కాటసాని ఓబుళరెడ్డిల చేతుల మీదుగా ప్రారంభించారు. ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి కుటుంబ సభ్యులతోపాటు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా బనగానపల్లె నవాబు వంశీయులు మీర్ ఫజల్ అలీఖాన్ బహదూర్, బనగానపల్లె నియోజకవర్గ వైసీపీ సీనియర్ నాయకులు కాటసాని ప్రసాదరెడ్డి, కర్నాటక స్టేట్ వక్ఫ్‌బోర్డు మెంబర్ మౌలానా అజర్ హుస్సేన్ అబేది, మౌలానా తషకూర్ హైదర్ అబేది, మౌలానా రియాజ్ అలీ సయ్యద్ దిల్‌దార్ హుస్సేన్‌లను పెద్దఎత్తున గజమాలలతో సత్కరించి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కాటసాని రామిరెడ్డి మాట్లాడుతూ బనగానపల్లె పట్టణంలో కోట్లాది రూపాయలతో ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి సహాయ సహకారాలతో పలు అభివృద్ధి పనులు చేయడం జరిగిందని అందులో భాగంగానే రూ.70లక్షలతో ప్రహరిగోడ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. గతంలో తన సొంత నిధులతో ఈద్గా ప్రహరి గోడలను నిర్మించడం జరిగిందని బుధవారం కాటసాని నాగార్జునరెడ్డి ఛారిటబుల్ ట్రస్ట్ ద్వారా రూ.35లక్షలతో ఇబాదాత్ ఖానాను నిర్మించడం జరిగిందని చెప్పారు. కలిసికట్టుగా ఉంటే ఏదైనా అభివృద్ధి చేసుకోవచ్చుని కావునా అందరు కలిసికట్టుగా ఉండి అభివృద్ధి పథంలో సాగాలని చెప్పారు. ఈ కార్యక్రమంలో షేక్ కార్పొరేషన్ రాష్ట్ర డైరెక్టర్ అబ్దుల్ ఖైర్, వైసీపీ నాయకులు అబ్దుల్ ఫైజ్, డాక్టర్ మహమ్మద్ హుస్సేన్, భానుముక్కల సహకార పరపతి సంఘం చైర్మన్ నీలి శ్రీనివాసులు, వార్డు మెంబర్ జి.వి.వెంకట్రామిరెడ్డి, శివ, మైనార్టీ నాయకులు సబ్దర్ హుస్సేన్, సజ్జాత్ హుస్సేన్, మహేది హుస్సేన్, హాజీ హుస్సేన్, సాబ్‌జాన్ హుస్సేన్, ముర్తుజా హుస్సేన్, అబ్బాస్ హుస్సేన్, మహమ్మదా, ఫోటోస్టూడియో బాషా, చాంద్‌బాషా, వైసీపీ నాయకులు, కార్యకర్తలు, ముస్లిం సోదరులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

## సమస్యలు ఉంటే మా దృష్టికి తీసుకురండి

**బేతంచెర్ల, జనవరి31, ప్రభాతవార్త:**



కాలనీలో ఏమైనా సమస్యలు ఉంటే తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని ఆర్థిక మంత్రి బుగ్గన రాజేంద్రనాథ్‌రెడ్డి తనయుడు బుగ్గన అర్జున్‌రెడ్డి, నగర పంచాయతీ చైర్మన్ సిహెచ్ చలంరెడ్డి, రాష్ట్ర గిడ్డంగులశాఖ డైరెక్టర్ సురేంద్రనాథ్‌రెడ్డి (బాబుల్‌రెడ్డి)లు అన్నారు. బుధవారం పట్టణంలోని సంజీవనగర్ కాలనీలో వారు పర్యటిస్తూ ఇంటింటికి తిరిగి సమస్యలు అడిగి తెలుసుకున్నారు. కాలనీలో ఎలాంటి సమస్యలు ఉన్నా వాటిని తమ దృష్టికి తీసుకువస్తే వెంటనే పరిష్కరిస్తామని వారు భరోసా ఇచ్చారు. వారితోపాటు వైసీపీ మండల కన్వీనర్ తిరుమలేశ్వరరెడ్డి, కాలనీ నాయకులు, కార్యకర్తలు ఉన్నారు.

# వైసిపిలో పైసలతోనే పదవులు - మాజీ ఎంఎల్ఏ బుడ్డా



: రెండోవ రోజు కొనసాగిన జయహో బిసి
: బడుగు, బలహీన వర్గాల కోసమే టిడిపి స్థాపించారు
: రైతన్నల శ్రేయోస్సు కోసం మండలంలో ప్రాజెక్టులు పూర్తి చేశాం
: సిద్దాపురం చెరువు నుంచి 5వేల ఎకరాలకు సాగునీరు అందించేందుకు చొరవ

**ఆత్మకూరు జనవరి31,ప్రభాతవార్త:** వైసిపి పార్టీలో పైసలతోనే పదవులు ఇచ్చారంటూ శ్రీశైలం నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ ఇంచార్జీ మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డి పేర్కొన్నారు. బుదవారం మండల పరిధిలోని అమలాపురం గ్రామంలో 2వ రోజు జయహో బిసి కార్యక్రమాని ప్రారంభించారు. ముందుగా గ్రామ ముఖ ద్వారంలో వెలసిన ఆంజనేయస్వామి ప్రత్యేక పూజలు చేశారు. అనంతరం జయహో బిసి కమిటి సభ్యల ఆధ్వర్యంలో బాణ సంచారంతో పూలమాలతో జనసంద్రం మద్యలో ర్యాలీగా తరలి వచ్చారు. అనంతరం ఏర్పాటు చేసిన జయహో బిసి సమావేశంలో మాజీ ఎంఎల్ఏ మాట్లాడుతూ స్వర్గీయ నందమూరి తారక రామారావు అట్టడుగు బడుగు, బలహీన వర్గాల సామాజిక ప్రజలను ఆర్థికంగా రాజకీయంగా నిలదొక్కుకునేందుకు తెలుగుదేశం పార్టీని స్థాపించడం జరిగిందని అన్నారు. తెలుగుదేశం పార్టీ ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులే నియోజకవర్గంలో కనిపిస్తున్నాయని తెలిపారు. 2018 సంవత్సరంలో రూ.120 కోట్లతో సిద్దాపురం ఎత్తిపోతాల పథకంను పూర్తి చేసి రైతులకు సాగు, త్రాగు నీరు అందించామని గుర్తు చేశారు. ఆత్మకూరు ప్రజలకు మంచినీటి సౌకర్యం కల్పించేందుకు నాన్అమృత్ పథకం క్రింద రూ.116 కోట్లతో నిధులు మంజూరు చేసిన ఘనత తెలుగుదేశంకే దక్కిందని అన్నారు. మరో 5వేల ఎకరాలకు సిద్దాపురం ఆయాకట్టు నుంచి ఇందిరేశ్వరం, అమలాపురం, శ్రీపతిరావుపేట, కృష్ణాపురం, వెంకటాపురం గ్రామాలకు సాగునీరు అందించేందుకు ప్రణాళికలు సిద్ధం చేయడం జరిగిందని అన్నారు. ఎన్నికలు రావడంతో ఆ పనులు కాస్తా ఆలస్యం అయిందని వివరించారు. శ్రీశైలం నియోజకవర్గంలో వైసిపి పాలనలో ఎస్సీ, బిసిలకు గ్రామ సర్పంచ్, ఎంపిటిసి, వార్డు కౌన్సిలర్, చైర్మన్లుగా పదవులు ఇవ్వాలంటే పైసలు ఇవ్వాల్సిందేనని ధ్వజమెత్తారు. వైసిపి పార్టీ సినియర్ నాయకుడు కుందురు శివారెడ్డికి ఎంపిపి పదవి ఇస్తానని రూ.60లక్షలు డబ్బులు ఇవ్వాలని చెప్పడంతో అతను ఇవ్వను అన్నడంతో ఆ పదవిని ఎస్సీ సామాజిక వర్గానికి చెందిన తిరుపాలమ్మకు 2 ఎకరాల పొలంను అమ్మి రూ.35లక్షలు డబ్బులు తీసుకోని పదవులు ఇచ్చారని తెలిపారు. ఆత్మకూరు మున్సిపల్ చైర్మన్ పదవికి రూ.2కోట్లు డబ్బులు తీసుకొని పదవులు ఇచ్చిన ఘనత ఎంఎల్ఏ శిల్పా చక్రపాణిరెడ్డికే దక్కిందని తెలియజేశారు. నియోజకవర్గంలో బెదరింపుల రాజకీయాలు చేస్తే ఎవరు చూస్తూ ఉరుకే ప్రసక్తే లేదని తెలిపారు. 2024 ఎన్నికలో ప్రజలు తెలుగుదేశం పార్టీని ఆదరించి మాజీ ఎంఎల్ఏ బుడ్డా రాజశేఖరరెడ్డిని అత్యదిక మెజార్టీతో గెలిపించాలని వివరించారు. ఈ కార్యక్రమంలో టిడిపి రాష్ట్ర బిసి సెల్ అధ్యక్షులు తిరుపాలుబాబు, కురువ సాధికారిక సభ్యులు శివప్రసాద్, కురువ మహనంది, తెలుగుదేశం పార్టీ మండల అధ్యక్షులు శివప్రసాద్రెడ్డి, అమలాపురం మాజీ సర్పంచ్ గోకారి, మాజీ సర్పంచ్ రవీంద్రబాబు, శాలివాహన జిల్లా కన్వీనర్ దగ్గుపాటి శ్రీనివాస్, పిన్నాపురం గ్రామ సర్పంచ్ మహనంది గంగాదేవి, జనసేన పార్టీ నాయకులు శ్రీరాములు, టిడిపి నాయకులు వెంకటరమణ, వేణుగోపాల్, మల్లికార్జునరెడ్డి, మాజీ ఎంపిటిసి శ్రీనివాసులు, ఎస్తేరయ్య, నాగేశ్వరరావు, మహిళలు ఉమాదేవి, తదితరులు పాల్గోన్నారు.

# చేసిన అభివృద్దిని చెప్పలేని అధికారులపై కౌన్సిలర్ మండిపాటు



**నందికొట్కూరు, జనవరి 31,ప్రభాతవార్త:** గత రెండున్నర ఏళ్ళుగా పట్టణంలోని వివిధ వార్డులలో జరిగిన అభివృద్ది పనుల గురించి సభ్యులకు చెప్పలేక పోయిన మున్సిపల్ అధికారులపై 17వ వార్డు కౌన్సిలర్ అబ్దుల్రవూఫ్ మండిపడ్డారు. బుధవారం మున్సిపల్ చైర్మన్ దాసి సుధాకర్రెడ్డి అధ్యక్షతన పులపాలక సంఘ కౌన్సిల్ సాధారణ సమావేశం జరిగింది. ఈ సంధర్భంగా 24వ వార్డు కౌన్సిలర్ చాంద్బాష మాట్లాడుతు పట్టణంలో నీటి సరఫరా కోసం వాడు మోటార్లు నాణ్యతలేనివి వాడుతున్నారని, వాటిని ఏ ధరతో కొనుగోలు చేస్తున్నారో కూడ సభ్యులకు తెలుపడంలేదని, నిత్యం మరమ్మత్తులు, కాలిపోవడం జరుగుతున్న సంభంధిత అధికారులు నిర్లక్ష్యం వహిస్తున్నారని దీంతో ప్రజాధనం ధుర్వినియోగం అవుతున్నదని ఆవేదన వ్యక్తం చేశారు. అలాగే మల్యాల పంప్హౌస్ దగ్గర ఉన్న మున్సిపాల్టి భూమి ఆక్రమణకు గురి అవుతున్న విషయం ప్రతి సమావేశంలో అడుగుతున్న అధికారులు స్పందించడంలేదని కాఆరణం తెలపాలని కోరారు. 2వ వార్డు కౌన్సిలర్ జాకీర్హుశ్శేన్ మాట్లాడుతు మదరసా వద్ద భారీ ఎత్తున సెల్ టవర్ ఏర్పాటు చేస్తున్నారని దీంతో మదరసాలో దాదాపు 200లకు పైగా చిన్నారులు ఉన్నారని వారిపై రేడియేషన్ ప్రభావం పడుతుందని చిన్నారుల తల్లిదండ్రులు అభ్యంతరం తెలిపిన ఎలా అనుమతి ఇచ్చారని ప్రశ్నించడంతో మేము అనుమతి ఇవ్వలేదని దానిని మరోచోట ఏర్పాటు చేసుకోమని తెలిపామని అధికారులు తెలిపారు. అలాగే 2వ వార్డులో అభివృద్ది పనులు జరగడంలేనది నా వార్డులో అభివృద్ది పనులు ఎందుకు చేపట్టడంలేని కౌన్సిలర్ ప్రశ్నించారు. ఇందుకు అధికారులు మౌనం వహించడంపై 17వ వార్డు కౌన్సిలర్ జోక్యం చేసుకొని ఆవార్డులో దాదారు వివిధ నిధుల నుండి రూ.70లక్షలతో అభివృద్ది పనులు జరిగాయని సంభంధిత అధికారులు ఎందుకు మాధానం ఇవ్వడంలేదని, సమావేశానికి పూర్తి సమాచారంతో రావాలని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. పలువురు సభ్యులు సమస్యలను సమావేశంలో వివరించారు. అనంతరం సభ్యులు తీర్మానాలకు అమోదం తెలిపారు. ఈ సమావేశంలో వైస్ చైర్మన్లు మొల్లరబ్బానీ, ప్రశాంతి, కో-ఆప్షన్ మెంబర్లు, కౌన్సిలర్లు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# నారా లోకేష్ను కలిసిన తమ్మడపల్లి విక్టర్

**నందికొట్కూరు, జనవరి 31,ప్రభాతవార్త:**



తెలుగుదేశం పార్టీ జాతీయ ప్రధాన కార్యదర్శి నారా లోకేష్ను తమ్మడపల్లి విక్టర్ అమరావతిలో కలిసారు. ఈ సంధర్బంగా ఆయన 2014 నుండి పార్టీలో ఉన్నాని, ఎవరు లేని సమయంలో పార్టీ జెండా కట్టానని అనాడు నాకు టికెట్టు ఇస్తామని చివరి నిమిషంలో మార్చారని లోకేష్కు వివరించానని అందుకు సానుకూలంగా స్పందించి టికెట్టు విషయంలో హామీ ఇచ్చినట్లుగా విక్టర్ తెలిపారు. తెలుగుదేశం పార్టీకి ఆశావహుల సంఖ్య పెరగడంపై అధిష్టానం అభ్యర్థుల ఎంపికలో అచితూచి అడుగువేస్తున్నట్లుగా పార్టీ రాష్ట్ర అధ్యక్షులు అచ్చెన్నాయుడు తెలిపారని విక్టర్ తెలిపారు.

# పారిశ్రామిక రంగంపై విద్యార్థులకు అవగాహన

**కోడుమూరు, జనవరి 31 , ప్రభాతవార్త ః**



స్థానిక ఎపి మోడల్ స్కూల్ విద్యార్థులకు బుధవారం పారిశ్రామిక రంగంపై పాఠశాల వోకేషనల్ ట్రైనర్ వరుణ్కుమార్ అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా విద్యార్థులకు స్థానిక 2వ సచివాలయంలో ప్రజలకు వినియోగిస్తున్న ఆన్లైన్ సేవల గురించి క్లుప్తంగా వివరించారు. పాఠశాలలోని విద్యార్థులకు ఐటి,ఐటిఐఇఎస్ వోకేషనల్ విద్యలో భాగంగా నేడు విద్యార్థులకు కంప్యూటర్ విద్య యొక్క ప్రాముఖ్యతతో పాటు సచివాలయంలో వినియోగించే డిజిటల్ సేవల గురించి విద్యార్థిని, విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపాల్ ఆశాజ్యోతి,పాఠశాల లెక్చరర్స్ జయచంద్ర,వరణ్కుమార్లు పాల్గొన్నారు.

# 49వ వార్డులో జరుగుతున్న పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలి

**కర్నూలు మున్సిపల్, జనవరి 31, ప్రభాతవార్త:** కర్నూలు నగరం 49వ వార్డులో జరుగుతున్న పనులపై విజిలెన్స్ విచారణ జరిపించాలని సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి గౌస్ దేశాయ్, ఎం రాజశేఖర్ డిమాండ్ చేశారు. కార్పొరేషన్ పరిధిలోని 49వ వార్డు కార్పొరేటర్ కృష్ణకాంత్ తన పలుకుబడిని ఉపయోగించి బాగున్న సిసి రోడ్డుపై మళ్లీ సిసిరోడ్డు వేసి ప్రజాధనం దుర్వినియోగం చేస్తున్నారన్నారు. 49వ వార్డులో రోడ్డు వేస్తున్న దానిలో పరిశీలించారు. ఈసందర్బంగా వారికి అసక్తికరమైన సంఘటనలు ఎదురయ్యాయి. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ 48, 49 వార్డుకు మధ్యలో మెయిన్రోడ్డు నుంచి రోజా దర్గాకు వెళ్లె రోడ్డు(రాధకృష్ణా హాస్పటల్ ఎదురుగా) చాల బాగున్నప్పటికి అదేరోడ్డుపై రోడ్డు వేయడం చాల విడ్డురంగా ఉందని ప్రజాధనం ఎలా టూటీచేయాలో కార్పొరేటర్ కృష్ణకాంత్కు బాగతెలుసన్నారు. ఏఈ, డిఈలు కమిషన్లకు కక్కుర్తిపడి పనులు పర్యవేక్షించకుండా గాలికి వదిలేశారని విమర్శించారు. ఈకార్యక్రమంలో నగర నాయకులు అబ్దుల్ దేశాయ్, రామకృష్ణ, షరిఫ్, నగర కమిటీ సభ్యులు మా బాష తదితరులు పాల్గొన్నారు.

# తాహాశీల్దార్ జయ్యన్నకు సత్కారం

**కోడుమూరు, జనవరి 31, ప్రభాతవార్త ః** రాష్ట్ర స్థాయి ఉత్తమ ఎన్నికల సహాయ అధికారిగా ఎంపికైన కోడుమూరు తాహాశీల్దార్ జయ్యన్నకు బుధవారం కోడుమూరు మండల డీలర్స్ అసోసియోషన్ ఆధ్వర్యంలో పూల మాలలు వేసి ఘనంగా సత్కరించారు. స్థానిక తాహాశీల్దార్ కార్యాలయంలో జరిగిన ఈ కార్యక్రమానికి మండల డీలర్స్,శివరాముడు, పురుషోత్తమ నాయుడు,శేషిరెడ్డి,యోగేశ్వరరెడ్డి,శెట్టి సతీష్,పులకుర్తి వెంకటరాముడు,శేఖర్,ఏసన్న,గోట్ల తిమ్మప్పలు పాల్గొన్నారు. ఈ సందర్బంగా జరిగిన సమావేశంలో డీలర్స్ అసోసియేషన్ నాయకులు శివరాముడు మాట్లాడారు. రాష్ట్ర ఎన్నికల అధికారుల ఆదేశాల మేరకు ఓటర్ల జాబితాపై కోడుమూరు మండలంలో నిర్వరామముంగా నిర్వహించి ఎన్నికల ప్రక్రియ కార్యక్రమాన్ని తాహాశీల్దార్ జయ్యన్న విజయవంతం చేశారు. ఈ సేవలను గుర్తించి జయ్యన్నను రాష్ట్ర స్థాయిలో ఎన్నికల అధికారులు ఉత్తమ సేవలకు అవార్డు ప్రకటించడంపై ఆయన హర్షించారు. ఈ సేవా పథకాన్ని తాహాశీల్దార్ జయ్యన్నకు గవర్నర్ అబ్దుల్ నజీర్ చేతుల మీదుగా అందుకోవడం పట్ల కోడుమూరు మండల రెవెన్యూ శాఖకు గర్వకారణమన్నారు. ఇలాంటి సేవా పథకాలు రాబోయే రోజుల్లో తాహాశీల్దార్ జయ్యన్న మరిన్ని ఉత్తమ సేవా పురస్కారాలు అందుకోవాలని ఆయన ఆశాబావం వ్యక్తం చేశారు. అలాగే మండలంలోని ఆయా గ్రామాల డీలర్లు కూడా తాహాశీల్దార్ జయ్యన్న అందుకున్న ఉతమ సేవా పథకంపై ప్రశంసించారు.

# జగనన్న కాలనీలో జరిగిన అవకతవకలపై విచారణ

**తుగ్గలి, జనవరి 31,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని బొందిమడుగుల గ్రామంలో నూతనంగా ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో భారీగా అవినీతి, అక్రమాలు జరిగాయని,జగనన్న కాలనీ ప్రజలకు ఇళ్లు నిర్మించుకునేందుకు అనుకూలమైన చోట లేఔట్లను ఇవ్వకుండ, ఏర్పాటు చేసిన జగనన్న కాలనీలో 13మందికి పట్టాలను పంపిణీ చేశారని జగనన్న కాలనీలో నీటి సౌకర్యం,విద్యుత్,రోడ్లు,పచ్చతోరణం స్కీం ద్వారా మొక్కలు నాటినట్లు రికార్డులు చేసి ప్రభుత్వ ధనాన్ని ఉద్దేశపూర్వకంగా అధికారులు థర్డ్ పార్టీకి మళ్లించారని,అనంతరం జగనన్న కాలనీని అధికారులు రద్దు చేయడం జరిగిందని ఎమ్మార్పీఎస్ఎస్ రాష్ట్ర వర్కింగ్ ప్రెసిడెంట్ టిఎం రమేష్ మాదిగ కర్నూలులో స్పందన కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ సృజనకు ఇటీవల ఫిర్యాదు చేయడం జరిగింది. అయితే జిల్లా కలెక్టర్,హౌసింగ్ పిడీలు బొందిమడుగులలోని జగనన్న కాలనీలో జరిగిన అవినీతి,అక్రమాలను విచారణకు హౌసింగ్ ఈఈ ప్రభాకర్ను విచారణకు ఆదేశించారు. దీంతో హౌసింగ్ ఈఈ ప్రభాకర్,పత్తికొండ హౌసింగ్ డిఈ విజయ్తో కలిసి బుధవారం జగనన్న కాలనీలో మౌలిక వసతులను పరిశీలించి,ఇంజనీరింగ్ అసిస్టెంట్ను పలు విషయాలను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జగనన్న కాలనీలో జరిగిన అవినీతి,అక్రమాలపై సమగ్ర విచారణ జరిపి ఒక నివేదికను తయారు చేసి జిల్లా అధికారులకు అందచేయడం జరుగుతుందని హౌసింగ్ ఈఈ తెలిపారు. ఈ కార్యక్రమంలో వైఎస్సార్ యువసేన నాయకుడు వడ్డే రంగస్వామి,ఎమ్మార్పీఎస్ఎస్ నాయకులు మద్దిలేటి,యేసేపు,రాజశేఖర్,పాండు తదితరులు పాల్గొన్నారు.

# జనసేన నియోజకవర్గ స్థాయి సమావేశం

**వెలుగోడు, జనవరి 31,ప్రభాతవార్త:**



జనసేన పార్టీ శ్రీశైలం నియోజకవర్గ స్థాయి విస్తృత సమావేశం బుధవారం నిర్వహించారు. పట్టణ న్యాయవాది దూపం అభిమన్యుడు నివాసంలో నిర్వహించారు. ఈ సందర్భంగా నాయకులు తెలుగుదేశం పార్టీ, జనసేన చేపట్టవలసిన విధివిధానాలపై చర్చించారు. టిడిపి,జనసేనల పార్టీ అభ్యర్థుల విజయం కోసం కలిసికట్టుగా సైనికుల్లా పని చేయాలన్నారు. రాష్ట్ర ప్రభుత్వం చేపట్టిన ప్రజా వ్యతిరేక విధానాలను ఖండిస్తూ ప్రజల్లోకి వెళ్ళాలని నాయకులు సూచించారు. అనంతరం జనసేన యూట్యూబ్ చానల్ వారు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో నియోజకవర్గం సమన్వయ కర్త రౌతు అశోక్కుమార్, శాలుబాష, మారెడ్డి రామయ్య, నల్లబోతుల మల్లికార్జున, శ్రీరాములు, జయంతాచారి తదితరులు పాల్గొన్నారు.

# ఫిబ్రవరి 2 నుంచి ఐసిటి సిములేషన్ ట్రైనింగ్

**నంద్యాల విద్య, జనవరి 31, ప్రభాతవార్తః** నంద్యాల జిల్లాలోని సమగ్ర శిక్షా అదేశాల మేరకు నంద్యాల, ఆళ్లగడ్డ, ఆత్మకూరు, నందికొట్కూరు. బనగానపల్లె, డోన్ మండల కేంద్రాల్లోని అన్ని యాజమాన్య పాఠశాలల్లో పనిచేయుచున్న ఉపాధ్యాయులకు శిక్షణ కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు జిల్లా విద్యాశాఖాధికారి కె సుధాకర్రెడ్డి తెలిపారు. ఐసిటి జిల్లా కో-ఆర్డినేటర్ గిరిబోయిన నాగేంద్రకుమార్ అధ్వర్యంలో ఈకార్యక్రమాలు ఈనెల 2వ తేది నుంచి 5వ తేది వరకు నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. 2వ తేదిన గణితం సబ్జెక్టుకు సంబంధించి, 3న భౌతికశాస్త్రం సంబంధించి, 5న జీవశాస్త్రం సంబంధించి ఉపాధ్యాయులు ఈశిక్షణ కార్యక్రమాల్లో పాల్గొనాలని సూచించారు. సబ్జెక్టుల వారిగా ఈ శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.

# నేడు ఇంటర్ పరీక్షలపై ప్రిన్సిపాల్స్తో ప్రత్యేక సమావేశం

**నంద్యాల విద్య, జనవరి 31 ప్రభాతవార్తః**



ఇంటర్ ప్రాక్టికల్ పరీక్షలు ఒకేషనల్ విద్యార్థులకు ఫిబ్రవరి 5వ తేదిన, రెగు ల్యలర్ విద్యారులకు ఫిబ్రవరి 11న ప్రారంభం అవుతాయని ఇందుకు సంబంధించి నేడు ఉమ్మడి కర్నూలు, నంద్యాల జిల్లాల్లోని ప్రిన్సిపాళ్లకు ప్రత్యేక సమావేశాన్ని ఏర్పాటు చేసినట్లు జిల్లా ఆర్ఐఓ గురువయ్యాశెట్టి తెలిపారు. ప్రభుత్వ ఎయిడెడ్, అన్ఎయిడెడ్ మోడల్స్కూల్, సాంఘీక సంక్షేమ, ఏపీ రెసిడెన్షియల్, మహాత్మజ్యోతిరావూ పూలే, కస్తూరిబా గురుకుల కళాశాలల ప్రిన్సిపాల్స్కు, అధ్యాపకులకు కంప్యూటర్ అపరేటర్లకు ప్రభుత్వ జూనియర్ కళాశాల కర్నూలులో నిర్వహిస్తున్నట్లు ఆయన తెలిపారు. ఈసమావేశానికి అందరు తప్పనిసరిగా హాజరుకావాలని ప్రాక్టికల్ పరీక్షల్లో ఎలాంటి అవకతవకలు జరగకుండా ప్రణాళిక బద్దంగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రాక్టికల్ పరీక్షల్లో మార్కులు సబ్జెక్టులవారిగా విద్యార్థులకు ఏరోజు మార్కులు ఆరోజు అన్లైన్ చేయాల్సిందేనని అందుకు ఎలా నమోదు చేయాలని అనే అంశాలను శిక్షణ నిర్వహిస్తారని ఆర్ఐఓ తెలిపారు.

# గోవర్ధనగిరిలో మారెమ్మ దేవర ఉత్సవాలు

**వెల్దుర్తి, జనవరి31,ప్రభాతవార్త :**



మండల పరిధిలోని గోవర్ధనగిరి గ్రామంలో గత 2 రోజులుగా నిర్వహిస్తున్న మారెమ్మ జాతర(దేవర) బుధవారం అశేష భక్త జనుల నడుమ ముగిసింది.చెర్లకొత్తూరు రహదారిలో ఉన్న మారెమ్మ ఆలయంలో భక్తులు ప్రత్యేక పూజలు చేశారు.అమ్మవారికి బోణాలు సమర్పించి తమ మొక్కును తీర్చుకున్నారు.భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలుగకుండా కమిటీ నిర్వాహకులు ఏర్పాట్లు చేపట్టారు.ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరుగకుండా వెల్దుర్తి సర్కిల్ సిఐ సురేష్కుమార్రెడ్డి ఆధ్వర్యంలో ఎస్సై చంద్రశేఖర్రెడ్డి,సిబ్బంది బందోబస్తు చర్యలు చేపట్టారు.ట్రాఫిక్కు అంతరాయం కలుగకుండా వాహన రాకపోకలను నియంత్రించారు.

# జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయండి

**చాగలమర్రి, జనవరి31, ప్రభాతవార్త:**



చాగలమర్రి పట్టణంలోని అమ్మవారి శాలలో శ్రీ వాసవి కళ్యాణమండపంలో ఫిబ్రవరి 1న జరిగే జయహో బిసి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని టీడీపీ జిల్లా బిసి సెల్ స్పోక్ పర్సన్ సల్ల నాగరాజు యాదవ్ పిలుపునిచ్చారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఉదయం 10గంటలకు మాజీ మంత్రి భూమా అఖిలప్రియ జయహో బిసి కార్యక్రమానికి వస్తున్నారని మండలంలోని బిసి సోదరులందరూ ఈ కార్యక్రమానికి భారీ సంఖ్యలో తరలివచ్చి విజయవంతం చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిసి యాదవ సాధికారిక జిల్లా కన్వీనర్ గుర్రప్పయాదవ్,శ్రీరాములు యాదవ్,వీరభద్రుడు యాదవ్,సుబ్బన్న,బోయ వెంకటేష్,రాముడు,ఓబులేసు తదితరులు పాల్గొన్నారు.

# 6న తాత్కాలిక అంగళ్ల నిర్వహణ కోసం వేలం పాటలు

**గడివేముల, జనవరి31, ప్రభాతవార్త:**

మండలంలోని గడిగరేవుల గ్రామ సమీపంలోని శ్రీ దుర్గా భోగేశ్వర ఆలయంలో మహాశివరాత్రి పండగను పురస్కరించుకుని తాత్కాలిక అంగళ్ల నిర్వహణ కోసం వేలం పాటలను ఈనెల 6వ తేదీన నిర్వహిస్తున్నట్లు ఆలయ ఈవో చంద్రశేఖర్రెడ్డి, ఆలయ చైర్మన్ సునీల్కుమార్రెడ్డి తెలిపారు. కలింగర పండ్లు అమ్ముకునే హక్కు, చెరుకుగడెలు అమ్మకునేందుకు 6వ తేదీ నుంచి 12వ తేదీ వరకు, ఐస్, కూల్డ్రింక్స్ దుకాణాల నిర్వహణ కోసం, సప్లయర్స్ డెకరేషన్ సామన్లు బాడుగకు ఇచ్చే హక్కు కోసం 17వ తేదీ నుంచి ఒక సంవత్సరం కాలం దుకాణాల నిర్వహణ కోసం వేలంపాటలు జరుగుతాయన్నారు. హిందూ దేవదాయ ధర్మదాయశాఖ చట్టం 30/87 ప్రకారం నిర్వహిస్తామని, ప్రతి పాటదారుడు రూ.10 వేలు డిపాజిట్ చెల్లించి వేలంపాటలో పాల్గొనాలన్నారు. దేవస్థానానికి పాత బకాయిలు ఉన్నవారు గానీ, దేవస్థానంపై దావాలు వేసిన వారు గానీ పాటలో పాల్గొనరాదన్నారు. పాట పూర్తి అయిన వెంటనే హెచ్చు పాటదారుడి డిపాజిట్లు తప్ప మిగతా వారి డిపాజిట్లు తిరిగి ఇవ్వడం జరుగుతుందన్నారు. పాటమొత్తంను చెల్లించి రశీదు పొందాలని సూచించారు.

# బాద్యతలు చేపట్టిన యస్ఐ వరప్రసాదు

**కోవెలకుంట్ల, జనవరి 31,ప్రభాతవార్త :**



కోవెలకుంట్ల సబ్ ఇంస్పెక్టరుగా వరప్రసాదు బుదవారము బాద్యతలు చేపట్టారు. ఇక్కడ పని చేస్తున్న యస్ఐ వెంకటరెడ్డి ఇటీవలే బదలీ చేశారు అయన స్థానములో అస్పరిలో పని చేస్తున్న వరప్రసాదును కోవెలకుంట్ల యస్ఐగా నియమించడముతో అయన బుదవారము బాద్యతలు చేసపట్టారు.

# కేంద్రం నిధులతోనే ప్రాంతీయ పార్టీల మనుగడ



**నందికొట్కూరు, జనవరి 31,ప్రభాతవార్త:** రాష్ట్రాలలో ప్రాంతీయ పార్టీలు కేంద్రం ఇచ్చే నిధులతోనే తమ మనుగడ సాగిస్తున్నాయని, ప్రాంతీయ పార్టీలను ఓడించి బిజెపిని ఆదరించాలని నంద్యాల జిల్లా బిజెపి కార్యదర్శి గూడూరు రవికుమార్రెడ్డి తెలిపారు. బుధవారం స్తానిక పార్టీ కార్యాలయంలో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతు రానున్న సార్వత్రిక ఎన్నిల్లో బిజెపి తన సత్తా చాటుతుందని, ప్రజలు బిజెపి నాయకత్వాన్ని విశ్వసిస్తున్నారని, అధికారం కోసం ప్రాంతీయ పార్టీలు ఎగబడుతున్నాయని ఆయన తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఇస్తున్న సంక్షేమ పథకాలను కూడ ప్రాంతయ పార్టీలు ప్రజలకు చెప్పులేని పరిస్థితుల్లో ఉన్నాయని ఆయన విమర్శించారు. సార్వత్రిక ఎన్నికల్లో నందికొట్కూరు నియోజకవర్గం నుండి బిజెపి పోటీ చేస్తుందని ప్రజలు నరేంద్ర మోడీ నాయకత్వాన్ని ఆదరిస్తారని ఆయన తెలిపారు. ఈ సమావేశంలో బిజెపి కార్యకర్తలు పాల్గొన్నారు.

# ఆర్టీసి పట్ల పెరుగుతున్న ఆదరణ- డియం

**నందికొట్కూరు, జనవరి 31,ప్రభాతవార్త:**



ప్రయాణికులకు కల్పిస్తున్న సౌకర్యాలు అలాగే కర్నూలుకు వెళ్ళే ప్రయాణికులకు గిఫ్ట్ కూపన్ల ద్వారా అంధిస్తున్న బహుమతుల వలన ప్రయాణికులు ఆర్టీసీ బస్సుల ప్రయాణించేందుకు ఆదరణ చూపుతున్నారని డిపో మేనేజర్ నాగేశ్వర్రావు తెలిపారు. బుధవారం ఆర్టీసీ బస్టాండులో ప్రయాణికుల సమక్షంలో గిఫ్ట్ కూపన్లను పరిశీలించగా మొదటి బహుమతి జంగ్లిసాహెబ్, రెండవ బహుమతి టి.పీతాంబరరెడ్డి, మూడవ బహుమతి యశ్వంత్కుమార్ విజేతలుగా కాగా వారికి డి.యం.బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆర్టీసీ సిబ్బంది, ప్రయాణికులు పాల్గొన్నారు.

# కార్మికుల సంక్షేమానికి తెదేపా పార్టీ అహర్నిషలు కృషి

– టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు

**ఆలూరు, జనవరి 31,ప్రభాతవార్త :**



కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ పార్టీ అహర్నిషలు కృషి చేస్తుందని టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు అన్నారు. బుధవారం టిఎన్టియుసి ఆధ్వర్యంలో చంద్రన్న కార్మిక చైతన్య యాత్ర ఆలూరుకు చేరుకుంది. ఆలూరు తెదేపా నాయకులు టిఎన్టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజుకు ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెదేపా హయాంలో కార్మికుల సంక్షేమానికి తెలుగుదేశం పార్టీ ఎనలేని కృషి చేసిందన్నారు. తెదేపా అధికారంలోకి వస్తే కార్మికుల సంక్షేమానికి పెద్దపీట వేస్తుందన్నారు. జగన్ ప్రభుత్వంలో కార్మిక సంక్షేమానికి నీరుగార్చారని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఔట్సోర్సింగ్ కార్మికులకు పనికి తగ్గ వేతనం అందడం లేదని మండిపడ్డారు. ఈ కార్యక్రమంలో టిఎన్టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్,కార్యదర్శి నరసింహులు యాదవ్,జిల్లా నాయకులు సురేంద్ర,నరసప్ప,గూళ్యం రామాంజనేయులు తదితరులున్నారు.

# వెలుగోడు ఎస్సైగా భూపాలుడు



**వెలుగోడు, జనవరి 31,ప్రభాతవార్త:** వెలుగోడు పోలీసే స్టేషన్ ఎస్సైగా భూపాలుడు నియమితులయ్యారు. బుధవారం పదవి భాధ్యతలు చేపట్టిన ఎస్సై మాట్లాడుతు అందరు శ్రాంత వాతావరణంలో ఉండాలని ఎవరైన చట్ట వ్యతిరేక కార్యకలాపాలకు ఆల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని, ఏమైన సమస్యలు ఉంటే తమ దృష్టికి తెస్తే మా పరిధిలో పరిష్కారిస్తామని ఆయన తెలిపారు. గతంలో ఇక్కడ పనిచేస్తున్న జగన్మోహన్ మిదుతూరు మండలానికి బదిలి కావడంతో ఆయన స్థానంలో నియమితులయ్యారు.

# వచ్చే ఎన్నికల్లో బీ వి గెలుపుఖాయం...

**నందవరం, జనవరి 31, ప్రభాతవార్తః**



వచ్చే ఎన్నికల్లో ఎమ్మిగనూరు నియోజకవర్గం నుంచి బి విజయ నాగేశ్వర్రెడ్డి గెలుపుఖాయమని క్లస్టర్ ఇంచార్జీ కాశీం వలి అన్నారు. బుధవారం మండల పరిధిలోని నాగలదిన్నె గ్రామంలో టిడిపి నాయకుల కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ రాబోయే సార్వత్రిక ఎన్నికల్లో అత్యధిక మెజార్టీతో తెలుగుదేశం పార్టీ రాష్ట్రంలో గెలుపుఖాయమన్నారు. అందులో భాగంగానే ఎమ్మిగనూరు నియోజకవర్గం నుండి బివి జయనాగేశ్వర్రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపిస్తామని పిలుపునిచ్చారు. ఈకార్యక్రమంలో మండల కన్వీనర్ చిన్నరాముడు, టిడిపి నాయకులు తెలుగు ఈరన్న, కైరవాడి వీరేష్, కనకవీడు డబ్బా ఈరన్న, రాయచోటి ఈరన్న, రాయచోటి రామకృష్ణారెడ్డి, గురజాల శివారెడ్డి, సోమన్న, ఆదిశేషు, మహబూబ్ దస్తగిరి, ఉరుకుంద, వీరేష్, మహేష్త తదితరులు పాల్గొన్నారు.

# అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు

– ఎస్ఐ జి పెద్దయ్యానాయుడు



**హొళగుంద, జనవరి 31,ప్రభాతవార్త :** మండలంలో ఎవరైనా అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవని హొళగుంద ఎస్ఐ జి పెద్దయ్యానాయుడు అన్నారు. హొళగుంద మండల నూతన ఎస్ఐగా జి పెద్దయ్యానాయుడు బుధవారం భాద్యతలు చేపట్టారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ కర్ణాటక మద్యం,నాటుసారా,పేకాట,క్రికెట్ బెట్టింగ్ తదితర అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారినైనా ఉపేక్షించేంది లేదన్నారు. ఎన్నికల నేపథ్యంలో ఎవరైన అక్రమ డబ్బు రవాణ,అల్లర్లు,గొడవలకు పాల్పడితే శాఖాపరమైన చర్యలు తప్పవన్నారు. గ్రామాల్లోని ప్రజలు అన్నదమ్ముల వలె కలిసిమెలసి జీవించాలన్నారు. ముఖ్యంగా రౌడీషీటర్లు ఎలాంటి గొడవలకు వెళ్లకుండ ఉండాలని సూచించారు.

# క్రైస్తవుల హక్కులను పోరాడి సాధించుకుంటాం

–ఏపీ క్రైస్తవ హక్కుల సమితి రాష్ట్ర కన్వీనర్

**కర్నూలు న్యూసిటి, జనవరి 31, ప్రభాతవార్తః**



రాష్ట్రంలో గత ప్రస్తుత ప్రభుత్వాలు క్రైస్తవులు ఎదుర్కొంటున్న సమస్యలను పరిష్కరించడంలో పూర్తిగా విఫలమయ్యాయని తమ హక్కులను పోరాడి సాధించుకుంటామని ఏపీ క్రైస్తవ హక్కుల సమితి రాష్ట్ర కన్వీనర్ కె హవిలాన్ బాబు అన్నారు. బుధవారం క్రైస్తవుల సమస్యల పరిష్కారం కోసం ఆంధ్రప్రదేశ్ క్రైస్తవుల హక్కుల సమితి అధ్వర్యంలో మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. నగరంలోని రాజ్విహార్ సెంటర్లోని అంబేద్కర్ భవన్ నుంచి ర్యాలీగా కలెక్టరేట్ వరకు చేరుకొని కలెక్టరేట్ వద్ద మహాధర్నా కార్యక్రమం నిర్వహించారు. సమితి కన్వీనర్ హవిలాన్ బాబు, కో-కన్వీనర్లు ఎస్ జయకాంత్లు మాట్లాడుతూ దళిత క్రైస్తవులను ఎస్సీ జాబితాలో చేర్చుతామని కాంగ్రెస్, టిడిపి ప్రభుత్వాలు తీవ్ర అన్యాయం చేశాయని విమర్శించారు. తమది క్రిస్టియన్ ప్రభుత్వమని క్రైస్తవులకు ఏమి చేసిందని నిలదీశారు. దేశంలో, రాష్ట్రంలో క్రిస్టియన్లపై దాడులు జరుగుతున్నా చర్యలు లేవని వెంటనే క్రైస్తవుల రక్షణకు చర్యలు తీసుకోవాలన్నారు. చట్టసభల్లో క్రైస్తవులకు ప్రాధాన్యత కల్పించాలని, క్రైస్తవుల అస్తులు అన్యాక్రాంతం కాకుండా చూడాలని డిమాండ్ చేశారు. క్రిస్టియన్లకు 5 శాతం రిజర్వేషన్లు పెంచి, ప్రత్యేక మైనార్టీ క్రైస్తవ కార్పొరేషన్ ఏర్పాటు చేయాలన్నారు. తమ ఓట్లతో గెలిచే ప్రభుత్వాలు తమను నిర్లక్ష్యం చేస్తే వచ్చే ఎన్నికల్లో వారికి బుద్ధిచెబుతామన్నారు. ఈకార్యక్రమంలో సమితి నాయకులు పులిజేకబ్, ఏవైఎన్బాబు, డి.ప్రకాష్, గున్నామార్క్, గ్లోరీ ప్రకాష్, సుందర్రాజు, దేవిడ్, సుందర్, అధిక సంఖ్యలో క్రైస్తవులు పాల్గొన్నారు.

# నేడు అర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారము

**నంద్యాల, జనవరి 31,ప్రభాతవార్తప్రతినిధి :** నంద్యాలజిల్లా అర్యవైశ్య సంఘం ప్రమాణస్వీకారము నేడు నిర్వహిస్తున్నట్లు సంఘం నూతన అద్యక్షులు బనవాసి నాగ.మహేష్ చెప్పారు. స్థానిక వాసవీ భవనములో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశములో అయన మాట్లాడుతూ ప్రమాణ స్వీకార కార్యక్రమమునకు ముఖ్య అధిదులుగా అంధ్రప్రదేశ్ అర్యవైశ్య వమాసభ అధ్యక్షులు చిన్నరామ సత్యనారాయణ, గౌరవాధ్యక్షులు జయంతి వెంకటేశ్వర్లు మాజీ రాజ్యసభ సభ్యులు టిజి వెంకటేశ్ పాల్గొంటారని చెప్పారు. అర్యవైశ్యులు రాజకీలయంగా ఎదగాలని అన్నారు. ఎన్నికల్లోఅర్యవైశ్యులు అందరూ నచ్చిన నాయకులకు ఓటు వేసుకోవాలని కోరారు. ఈకార్యక్రమంలో కాల్వ విజయశేఖరు, మామిల్ల నాగరాజు, అడ్డగాళ్ల మదుసూదనరావు, తదితరులు పాల్గొన్నారు.

# 61 మంది తాశీల్దార్ల బదిలీ..!

**: ఎన్నికల కమిషన్ ఆదేశాల మేరకు ట్రాన్స్ఫర్‌లు**

**కర్నూలు, జనవరి 31, ప్రభాతవార్త :** ఉమ్మడి కర్నూలు జిల్లాలో 61 మంది తాసిల్దార్లను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం బుధవారం సాయంత్రం ఆదేశాలు జారీ చేసింది. సార్వత్రిక ఎన్నికల నేపథ్యంలో ఎలక్షన్ కమిషన్ ఇచ్చిన ఆదేశాల మేరకు ఈ బదిలీలు జరిగాయి. తాసిల్దారులలో ఒకే ప్రాంతంలో మూడు సంవత్సరములు సర్వీస్ ఉన్న తాసిల్దార్‌లతో పాటు, సొంత జిల్లాలో పనిచేస్తున్న తహాసిల్దార్లను బదిలీ చేయాలని ఎన్నికల కమిషన్ ఆదేశించింది. ఆ మేరకు ఉమ్మడి కర్నూలు జిల్లాలో 72 మంది తాసిల్దార్ పోస్టులు ఉన్నాయి. అందులో ఇద్దరు వివిధ కారణాలతో విధుల్లో లేరు. మిగిలిన 70 మంది తహాసీల్దారులలో ఒకరిని మూడు సంవత్సరముల లోపు సర్వీసు ఉందనే కారణంతో బదిలీల నుంచి మినహాయించారు. మరో ఎనిమిది మంది తాసిల్దారులు రిటైర్మెంట్‌కు దగ్గర్లో ఉన్నారన్న కారణంతో బదిలీల నుంచి మినహాయించారు. మిగిలిన 61 మంది తాసిల్దార్లను జోన్ ఫోర్ పరిధిలో అంటే రాయలసీమ జిల్లాలోని ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. రాయలసీమ నాలుగు జిల్లాలు జోన్ ఫోర్ కిందకు వస్తాయి. దీంతో ప్రస్తుత బదిలీలు జోన్ పరిధిలోనే జరిగాయి. కాగా ఈ బదిలీలకు ముందే బదిలీల విషయంలో తాసిల్దార్‌ల నుంచి ఆప్షన్స్ తీసుకున్నట్లు తెలుస్తోంది. దీంతో వారు అడిగిన జిల్లాలకు బదిలీ చేశారు. అయితే ఆ జిల్లాలో ఎక్కడ పోస్టింగ్ ఇస్తారు అనే విషయంపై ప్రస్తుతం స్పష్టత లేదు. కర్నూలు జిల్లా నుంచి ఎక్కువమంది అనంతపురం జిల్లాకు బదిలీ కాగా, తర్వాతి స్థానంలో చిత్తూరుకు వెళ్లారు, అతి కొద్ది మంది మాత్రమే వైయస్సార్ కడప జిల్లాకు బదిలీపై వెళ్లారు. ప్రస్తుత బదిలీలు వెంటనే అమలు చేయాలని సిసిఎల్ఏ అధికారులు జిల్లా కలెక్టర్లకు సూచించారు. అంతేగాక ఈ బదిలీలు ఎన్నికల కమిషన్ సూచనల మేరకు జరుగుతున్నాయి. కావున ఇందులో ఎలాంటి మార్పులు ఉండవని సిసిఎల్ఏ బదిలీల ఉత్తర్వులలో పేర్కొంది. ఏది ఏమైనా సోమవారం నుండి ఉమ్మడి కర్నూలు జిల్లాలో కొత్త తాసిల్దార్లు పనిచేయడం ప్రారంభిస్తారు.

# బయట తిరుగుతున్న చిన్నారులను చిల్డ్రన్స్ హోమ్‌లో చేర్పించాలి



**నందికొట్కూరు, జనవరి 31, ప్రభాతవార్త:** వీధులలో తిరుగుతున్న చిన్నారులను గుర్తించి వారిని తల్లిదండ్రులకు అప్పగించాలని ఎవరు లేని పక్షంలో చిల్డ్రన్స్ హోమ్‌లో చేర్పించాలని సీనియర్ సివిల్ జడ్జి శ్రీమతి ఇందిరా ప్రియదర్శిని తెలిపారు. బుధవారం స్తానిక కోర్టు ఆవరణంలో స్ట్రీట్ చిల్డ్రన్స్ డే సంధర్భంగా అధికారులతో న్యాయ విజ్ఞాన సదస్సు నిర్వహించారు. ఈ సంధర్భంగా జడ్జి మాట్లాడుతు చిన్నారులకు ప్రభుత్వం అన్ని సౌకర్యాలు కల్పిస్తుందని సంభంధిత అధికారులు చిన్నారులను గుర్తించి హోమ్‌లో చేర్పించాలన్నారు. అలాగే మార్చి 9వ తేదీన జాతీయ లోక అదాలత్ లో ఏమైన సివిల్ మరియు క్రిమినల్ కాంపౌండబుల్ ఎక్స్ సైజ్ శాఖ, మున్సిపల్ కేసులు రాజీ ద్వారా పరిష్కారించుకోవచ్చునని జడ్జి తెలిపారు. ఈ సమావేశంలో సిడిపిఓ కోటేశ్వరి, యం.ఇ.ఓ. ఫైజున్నిసాబేగం, ఎస్సై ఉశేన్‌సాహెబ్, న్యాయవాదులు పాల్గొన్నారు.

# టిబి, ఇన్ఫెక్షన్ కంట్రోల్ బేసిక్స్‌పై అవగాహన



**కర్నూలు అర్బన్, జనవరి 31, ప్రభాతవార్త:** కర్నూలు ప్రభుత్వ సర్వజన వైద్యశాలలో టిబి ముక్త్‌భారత్ ఐపిసి శిక్షణ నిశ్చిత్ ప్లస్ షేర్ ఇండియా వైద్యులు, వైద్యసిబ్బందితో అవగాహన కార్యక్రమం నిర్వహించినట్లు అడిషనల్ డిఎంఈ అండ్ సూపరింటెండెంట్ డా.వి వెంకటరంగారెడ్డి తెలిపారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ టిబి ముక్త్‌భారత్ ఐపిసి శిక్షణ కార్యక్రమానికి పవర్ ప్రజేంటేషన్ ద్వారా అవగాహన నిర్వహించినట్లు తెలిపారు. వైద్యులు మరియు నర్సింగ్ సిబ్బంది ల్యాబ్ టెక్నిషియన్లు, బయో మెడికల్ ఇంజనీర్లు శానిటేషన్ సూపర్‌వైజర్లు పాల్గొన్న వైద్యసిబ్బందితో అంటువ్యాధులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు నివారణ కొరకు సంబంధించిన విషయాలపై పలు సూచనలు తెలియజేశారు. వైద్యసిబ్బంది తీసుకోవాల్సిన జాగ్రత్తలు, క్రిమిసంహారక మరియు స్టెరిలైజేషన్ పర్యావరణ సంక్రమణ నియంత్రణ చేతి పరిశుభ్రమైన ఐసోలేషన్ జాగ్రత్తలు మల్టీడ్రగ్, రెసిస్టెంట్ ఆర్గాని జమ్స్ పలు విషయాలపై సమీక్ష నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్య అతిథిగా డా.సతీష్ కపిల్యవార్ అసోసియేషన్ ప్రాజెక్టు డైరెక్టర్ షేర్ ఇండియా పాల్గొన్నారు. ఈకార్యక్రమంలో కర్నూలు వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డా.సుధాకర్, సిఎస్ఆర్ఎంఓ డా.వెంకటేశ్వర్‌రావు, మైక్రోబయాలజీ విభాగం ప్రొఫెసర్ డా.రేణుకాదేవి, హెచ్ఓడిస్ డా.శ్రీలక్ష్మి, డా.సీతారామయ్య, డా.రాం బాలాజీ నాయక్, హాస్పటల్ అడ్మినిస్ట్రేటర్ డా.శివబాల నగాంజన్, డా.సునీల్ ప్రశాంత్, డా.కిరణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# సుప్రీంకోర్టు తీర్పు సైకో జగన్ ప్రభుత్వానికి చెంపపెట్టు : బిటి నాయుడు



**కర్నూలు న్యూసిటి, జనవరి 31, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి చంద్రబాబు నాయుడిపై అక్రమ కేసులు పెట్టించి క్షణికానందం పొందిన వైసీపీ ప్రభుత్వానికి ఒక చెంపపెట్టులాంటిందని కర్నూలు పార్లమెంటు టిడిపి అధ్యక్షులు, ఎమ్మెల్సీ బిటి నాయుడు పేర్కొన్నారు. ఈసంద ర్భంగా వారు మీడియాతో మాట్లాడుతూ టిడిపి జాతీయ అధ్యక్షుడు నారాచంద్రబాబుపై జగన్ ప్రభుత్వం పెట్టిన అక్రమ కేసుల్లో ఇన్నర్ రింగ్‌రోడ్డు ఒకటని ఈకేసులో చంద్రబాబుకిచ్చిన ముందస్తు బెయిల్‌ను రద్దుచేయాలని సుప్రీం కోర్టులో వేసిన కేసును కొట్టివేస్తు కోర్టు తీర్పు వెలువరించడంతో ఈవిషయమై కోర్టుచేసిన వ్యాఖ్యాలకు వైసీపీ నాయకులు సిగ్గుపడాల న్నారు. హైకోర్టు తీర్పును సమర్థించడంతో వైసీపీ నాయకులకు నోటమాట రాలేదన్నారు. జగన్ ఎన్ని కుట్రలు చేసినా ప్రజల నుండి చంద్రబాబును దూరం చేయలేరన్నారు. జగన్ చేస్తున్న అక్రమాలు, వైఫల్యాలను రా... కదలిరా! అంటూ చంద్రబాబు నాయుడు గత నెలరోజులుగా ప్రజలకు వివరిస్తు పోరాటయోధుడుగా ప్రజల్లో నిలిచారన్నారు. రాష్ట్రంలో జగన్‌మోహన్‌రెడ్డి పట్ల వ్యతిరేకత స్పష్టం కావడంతో ప్రజల్లో తిరుగుబాటు వస్తుందని ముందుగానే ఓటమిని అంగీకరించారన్నారు. ఏపీలో రైతుల ఆత్మహత్యలు అధికమయ్యాయని, చంద్రన్న భీమా, వ్యవసాయ రాయితీలు, విదేశీ విద్య వంటి వాటితోపాటు 100 పథకాలను రద్దుచేశారని విమర్శించారు. రాబోయే ఎన్నికల్లో జగన్‌కు ఓటమి తప్పదని హెచ్చరించారు.

# యువనేత చల్లా విక్రాంత్‌రెడ్డి దారి ఏటు?

**– ఆసక్తితో ఎదురుచుస్తున్న అభిమానులు**



**ఆవుకు, జనవరి 31, ప్రభాతవార్త:** ఉమ్మడి ఆంధ్ర ప్రదేశ్ కుటుంబంలో చల్లా కుటుంబం తెలియనివారు లేరు. ఐదు దశాబ్దాలుగా చల్లా కుటుంబంలో చల్లా ప్రభాకర్‌రెడ్డి ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై పోరాడుతూ ప్రత్యేక గుర్తింపు పొందారు. ఇప్పుడు చల్లా ప్రభాకర్‌రెడ్డి కుమారుడు చల్లా విక్రాంత్‌రెడ్డి కూడ రెట్టింపు ఉత్సాహంతో ప్రజలతో కలిసి ప్రజల సమస్యల కోసం పాటుపడుతూ ప్రత్యేక గుర్తింపు, అదరణ, పొందారు. నిత్యం ప్రజల సమస్యల పరిస్కారానికి కృషిచేస్తు ప్రజా నాయకుడిగా గుర్తింపు ఉంది. చల్లా కుటుంబంలో అతిచిన్నవయసులోనే ప్రజలతో కలిసి సమస్యలపై పోరాడుతూ ప్రజల అదరాభిమానాలు పొందిన నేతగా ఎదిగాడు. నియోజకవర్గంలో ఎక్కడికి వెళ్లినా చల్లా విక్రాంత్‌రెడ్డికి యువతరం బ్రహ్మరథం పడుతుందంటే అతియోశక్తికాదు. ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటూ ప్రజల సమస్యల పరిష్కారానికి కృషిచేస్తున్నారు. కానీ గత కొంతకాలం నుండి పార్టీ కార్యకలాపాలకు చల్లా విక్రాంత్‌రెడ్డి దూరంగా ఉన్నారు. ఈవిషయంపై మండలంలోని ప్రజలు చల్లా విక్రాంత్‌రెడ్డి ఇతర పార్టీలవైపు మొగ్గుచూపుతున్నట్లు పెద్ద ఎత్తున ప్రచారం జరుగుతుంది. చల్లా విక్రాంత్‌రెడ్డికి మండలంలో ప్రత్యేక గుర్తింపు స్థానం ఉంది. చల్లా విక్రాంత్‌రెడ్డి తన తండ్రి చల్లా ప్రభాకర్‌రెడ్డి అడుగుజాడల్లో నడుస్తు గుర్తింపు పొందారు. గతంలో స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా రామకృష్ణారెడ్డి (పెద్దాయన), మరియు స్వర్గీయ ఎమ్మెల్సీ చల్లా భగీరథరెడ్డితో కలిసి చురుగ్గా రాజకీయాల్లో పాల్గొంటూ ఉండేవారు. అనంతరం ఆవుకు జడ్పీటిసి చల్లా శ్రీలక్ష్మీతో కలిసి పార్టీ కార్యకలాపాల్లో పాల్గొంటూ ఉండేవారు. అదేసమయంలో తనవాక్‌ఛాతుర్యంతో యువతను ఆకట్టుకుంటూ వచ్చారు. అయితే తమకు సరైన గుర్తింపు దక్కలేదని గత కొంతకాలం నుండి పార్టీ కార్యకలాపాలకు దూరంగా ఉన్నట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. చల్లా రామకృష్ణారెడ్డి, చల్లా భగీరథరెడ్డి ఆశయాలను ప్రజల ముందుకు తీసుకెళ్తు యువతరాన్ని ఆకట్టుకుంటూ వస్తున్నారు. అయితే ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు ఉన్నా ఈ యువనాయకున్ని ఏపార్టీ వలలో వేసుకుంటుదో? ఏ పార్టీ ఈ నాయకునికి ప్రాధాన్యత ఇస్తుందో..? ఏ పార్టీ తన సేవలను వినియోగించుకుంటుందో.? వచ్చే ఎన్నికల్లో ఏ పార్టీకి తన సేవలను అందిస్తారో..? అని ప్రజలు ఎదురుచుస్తున్నారు.

# హాలిగేరలో విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కిరాణషాపు దగ్ధం

**- రూ.5లక్షలు ఆస్తినష్టం**



**ఆస్పరి, జనవరి 31, ప్రభాతవార్త**

మండల పరిధిలోని హాలిగేర గ్రామంలో మంగళవారం రాత్రి 1.30గంటలకు విద్యుత్ షార్ట్ సర్క్యూట్‌తో కిరాణషాపులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. మంటలను గుర్తించిన గ్రామస్తులు ఫైర్‌స్టేషన్‌కు ఫోన్ చేయగా పత్తికొండ నుండి ఫైర్ అధికారులు హాలిగేర చేరుకుని మంటలు అదుపు చేశారు. అంతలోపే జరగాల్సిన నష్టం జరిగిపోయింది. గ్రామస్తులు తెలిపిన వివరాలు ఇలా వున్నాయి. తంగరడోనకు గ్రామానికి చెందిన హరిజన ఈరన్న దాదాపుగా 10సం॥ల క్రితం హాలిగేర గ్రామానికి వచ్చాడు. హరిజన రోశమ్మను వివాహం చేసుకుని హాలిగేర గ్రామంలో జీవనం సాగిస్తున్నాడు. వారి జీవనోపాధి కోసం గ్రామంలో కిరాణషాపు పెట్టుకుని జీవిస్తున్నారు. మంగళవారం రాత్రి ఒక్కసారిగా మంటలు చెలరేగడంతో గమనించిన చుట్టుపక్కల వారు అగ్నిమాపక సిబ్బందికి సమాచారం ఇచ్చారు. సిబ్బంది మంటలు అదుపు చేశారు. అప్పటికే కిరాణషాపులో ఉన్న రూ.1లక్ష నగదు, 2 సెల్‌ఫోన్లు, ఫర్నీచర్, ఫ్రిజ్, బియ్యం, బ్యాళ్లు, కిరాణ సరుకులు, నిత్యావసర సరుకులు తదితర సామాగ్రి పూర్తిగా కాలిపోవడంతో దాదాపు రూ.5లక్షలు ఆస్తినష్టం వాటిల్లిందని హరిజన రోశమ్మ తెలిపారు. ఈ విషయం తెలుసుకున్న గ్రామ సర్పంచ్ నింగమ్మ, వైసిపి నాయకుడు నాయుడు, విఆర్ఓ రాజేశ్వరిలు సంఘటన స్థలాన్ని పరిశీలించి తహాశీల్దార్ కుమారస్వామికి విషయాన్ని తెలియజేశారు. నిరుపేద కుటుంబమైన హరిజన రోశమ్మ కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకోవాలని సర్పంచ్ నింగమ్మ కోరారు.

# లోక సభలో గోరంట్ల మాదవ్ సభ్యత్వాని తొలగించాలి



**నంద్యాల, జనవరి 31, ప్రభాతవార్తప్రతినిధి**

అనంతపురం జిల్లా హిందూపురం వైసిపి యంపి గోరంట్ల మాదవ్ సభ్యత్వాన్ని లోక్ సభలో తొలగించాలని కురువ సంఘం చైర్మన్ శ్రీనివాసరావు కోరారు. బుదవారం నంద్యాల యస్‌పి రఘువీరారెడ్డిని అ సంఘం సభ్యులు కలిసి గోరంట్ల మాదవ్‌పై పిర్యాదు చేశారు. ప్రముఖ శైవ క్షేత్రమైన శ్రీశైలంలోఉన్న కురువ సంఘం సత్రాన్ని మాదవ్ దౌర్జన్యం గా ఆక్రమించారని వారు యస్‌పి పిర్యాదు చేశారు. ఈసందర్భంగా వారు అక్కడున్న విలేకర్లతో మాట్లాడుతు గోరంట్ల మాదవ్ లోక్ సభ సభ్యత్వంను వెంటనే రద్దు చేయాలని కోరారు. శ్రీశైలంలోని కురువ సంఘం స త్రం తాళాలు పగుల గొట్టి కమిటి మెంబర్లను బెదిరించిన గోరంట్లపై పోలీసు కేసు నమోదు చేయాలని కోరారు. అయితే ఈవిషయం గురించి పిర్యాదు చేసిన పట్టించుకోలేదని వారు అవేదన వ్యక్తం చేశారు.

# కొలిమిగుండ్ల తహసీల్దార్ చిత్తూరు జిల్లాకు బదిలీ



**కొలిమిగుండ్ల, జనవరి31, ప్రభాతవార్త:** కొలిమిగుండ్ల మండల తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్‌ను ఉన్నతాధికారులు చిత్తూరు జిల్లాకు బదిలీ చేశారు. ఈ మేరకు బుధవారం అధికారికంగా ఉత్తర్వులు విడుదల చేశారు. ఎన్నికలు సమీపిస్తున్న నేపథ్యంలో జిల్లాకు చెందిన పలువురు తహసీల్దార్లను పెద్దఎత్తున ఇతర జిల్లాలకు బదిలీ చేశారు. ఈ నేపథ్యంలో కొలిమిగుండ్ల తహసీల్దార్ ధోనిఆల్ఫ్రెడ్‌ను కూడా చిత్తూరు జిల్లాకు కేటాయిస్తూ ఉత్తర్వులు జారీ చేశారు. జిల్లాకు నూతన తహసీల్దార్లు రావాల్సి ఉంది.

# అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లులా కొనసాగాలంటే మళ్లీ చంద్రన్న రావాలి..!

**- టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె భూపాల్‌చౌదరి**



**ఆదోని, జనవరి 31, ప్రభాతవార్త :** అభివృద్ధి, సంక్షేమం రెండుకళ్లులా కొనసాగాలంటే మళ్లీ చంద్రన్న పాలన రావాలని టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె భూపాల్‌చౌదరి అన్నారు. టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు గొట్టుముక్కల రఘురామరాజు ఆధ్వర్యంలో చేపట్టిన టెక్కలి టు కుప్పం చంద్రన్న కార్మిక చైతన్య బస్సుయాత్ర బుధవారం ఆదోనికి చేరుకుంది. టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె భూపాల్‌చౌదరి, కార్మికులు, నాయకులు, కార్యకర్తలు పెద్దఎత్తున పాల్గొని ఘనస్వాగతం పలికి పట్టణంలోని ఎన్‌టిఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. ఈ సందర్భంగా టిఎన్‌టియుసి రాష్ట్ర అధ్యక్షులు రఘురామరాజు, టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి కె భూపాల్‌చౌదరిలు మాట్లాడుతూ ఇప్పుడున్న జగన్‌రెడ్డి ప్రభుత్వం అన్ని రకాల కార్మికులను కార్మిక వ్యవస్థలను నాశనం చేసి రాష్ట్రాన్ని సర్వనాశనం చేశాడన్నారు. గత తెదేపా ప్రభుత్వంలో ఉచిత ఇసుక, ఆదరణ పథకాలు, భవన నిర్మాణ కార్మిక కుటుంబ సభ్యులకి ప్రమాదభీమా , పెళ్లికానుక, అన్నాక్యాంటీన్లు, కియా పరిశ్రమ ఇలా అన్ని రంగాల్లో అభివృద్ధి జరిగిందన్నారు. తిరిగి చంద్రన్న పాలన రావాలని రాష్ట్రమంతటా కార్మిక చైతన్య బస్సుయాత్రతో కార్మికులను చైతన్యం చేసే ఉద్దేశ్యంతో రావడం జరిగిందన్నారు. టిడిపి అభ్యర్థి మీనాక్షినాయుడును అత్యధిక మెజార్టీతో గెలిపించి చంద్రబాబుకు కానుకగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఎన్‌టియుసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అశోక్, జి నరసింహులు యాదవ్, ప్రధాన కార్యదర్శి మోహన్, శివాజీ, బుద్దారెడ్డి, వెంకటేష్, లక్ష్మీనారాయణ, జయరాం, రాజు, దుబ్బరామాంజి, ఈరన్న, సజ్జత్, లచ్చ, రామకృష్ణ, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ప్రజల మన్ననలు పొందేలా పని చేయాలి : తహశీల్దార్ రాజశేఖరబాబు



**జూపాడుబంగ్లా, జనవరి 31, ప్రభాతవార్త :** ప్రజల మన్ననలు పొందేలా ప్రభుత్వ ఉద్యోగులు పని చేయాలని నందికొట్కూరు తహశీల్దార్ రాజశేఖరబాబు అన్నారు. మండల కేంద్రమైన జూపాడుబంగ్లా తహశీల్దార్ కార్యాలయంలో బుధవారం బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ పుల్లయ్య యాదవ్‌కు ఆత్మీయ వీడ్కోలు కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా రాజశేఖరబాబు మాట్లాడుతూ మంగళగిరి నుంచి ప్రధాన భూ పరిపాలన కార్యాలయం నుంచి ట్రైనింగ్‌పై జూపాడుబంగ్లా మండల తహశీల్దార్‌గా వచ్చారన్నారు. ఇక్కడ పని చేసిన అనతికాలంలోనే ప్రజల మన్ననలు పొందారన్నారు. ముఖ్యంగా తహశీల్దార్ కార్యాలయ ఆవరణలో చెట్లు నాటించి పర్యావరణ పరిరక్షణపై తనకు ఎంత మక్కువ ఉందో చాటుకున్నారన్నారు. పదోన్నతిపై పుల్లయ్య యాదవ్ తిరిగి మాతృ సంస్థకు బదిలీపై వెళ్తున్నారని, అక్కడ కూడా మంచి పేరు సంపాదించుకోవాలన్నారు. ఈ ప్రాంత రైతాంగానికి సేవ చేసే భాగ్యం దక్కడం తన అదృష్టమని ఈ సందర్భంగా బదిలీపై వెళ్తున్న తహశీల్దార్ పుల్లయ్యయాదవ్ అన్నారు. అనంతరం ఆయనను పలువురు సన్మానించారు. తహశీల్దార్ చంద్రశేఖర్, డిప్యూటీ తహశీల్దార్ నాగన్న, ఆర్ఐ శ్రీరంగారెడ్డి, ఎండిఎస్ షహీనాపర్వీన్, ఎఎస్ఓ హనుమంతు, కాంగ్రెస్ నాయకుడు అశోకరత్నం, విఆర్ఓలు మౌలా బాష, చంద్రశేఖర్, ఈశ్వరయ్య, మనోహర్, సాయిబాబ, తదితరులు పాల్గొన్నారు.

# జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యం

**- ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి**



**హొళగుంద, జనవరి 31, ప్రభాతవార్త :** జగనన్నతోనే రాష్ట్ర అభివృద్ధి, సంక్షేమం సాధ్యమవుతుందని ఆలూరు వైసిపి ఇంచార్జ్ విరుపాక్షి అన్నారు. బుధవారం హొళగుందలో వైసిపి నూతన కార్యాలయాన్ని ప్రారంభించి భారతరత్న డాక్టర్ బిఆర్ అంబేద్కర్, వైఎస్ రాజశేఖర్‌రెడ్డి, వాల్మీకి మహర్షి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. అనంతరం కార్యకర్తలతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రతిఒక్క కార్యకర్త ఎన్నికల వేలలో ఎన్నికల కోడ్‌ను ఉల్లంఘించకుండ పార్టీ కోసం కష్టపడి పనిచేయాలన్నారు. సిఎం జగన్ ఏ రాష్ట్రంలో లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమ పథకాలు అందించి ప్రజల గుండెల్లో చెరగని ముద్ర వేసుకున్నారన్నారు. ఏ ముఖ్యమంత్రి చెప్పని విధంగా సిఎం జగన్ మీకు సంక్షేమ పథకాలు అందితేనే తనకు ఓటు వేయాలని అడుగుతున్నాడని ఇలాంటి ముఖ్యమంత్రిని రాష్ట్ర చరిత్రలో ఎక్కడ చూడలేదన్నారు. అనంతరం మండల కన్వినర్ షఫీవుల్లా, ఎంపిపి తనయుడు ఈసా, జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బావ శేషప్పలు మాట్లాడుతూ నాడు-నేడు, విద్యాదీవెన, అమ్మఒడి తదితర సంక్షేమ పథకాలు అందించిన ఘనత సిఎం జగన్‌మోహన్‌రెడ్డిదేనన్నారు. గత ఎన్నికల్లో 40వేల మెజార్టీతో వైసిపి అభ్యర్థి గెలిచారని ఈ ఎన్నికల్లో 50వేల ఓట్ల మెజార్టీతో వైసిపి అభ్యర్థి విరుపాక్షిని గెలిపించుకుంటామని ధీమా వ్యక్తం చేశారు. అలాగే హొళగుందలో రూ.3కోట్ల38లక్షలతో నాలుగు సచివాలయాలు, ఆర్‌బికె కేంద్రాలు, 2మినీ క్లినిక్‌లు ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. ఆలూరు గడ్డపై మూడోసారి వైసిపి జెండా ఎగురవేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో అడ్వైజర్ బోర్డు చైర్మన్ మల్లికార్జున, నాయకులు ఎస్‌కె గిరి, యువ నాయకులు దర్గప్ప, సీనియర్ నాయకులు హనుమప్ప, నూరుల్లా, రహంతుల్లా, హఫీజ్, ఇమానుల్లా, రఫిక్, రామకృష్ణ, గోవిందు, చిప్పగిరి మారయ్య, మఠ్రిస్వామి, షేక్షావలి, లోకనాథ్, వెంకటేష్, విరుపాక్షి తదితరులు పాల్గొన్నారు.

# ఆలూరు గడ్డపై వైకాపా జెండాను ఎగురవేస్తాం..!

**– మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిన్నఈరన్న**

**ఆలూరు, జనవరి 31, ప్రభాతవార్త :** రానున్న ఎన్నికల్లో ఆలూరు గడ్డపై వైకాపా జెండాను ఎగురవేస్తామని ఆలూరు మార్కెట్‌యార్డు వైస్ చైర్మన్ చిన్నఈరన్న, వైకాపా నాయకులు మొలగవల్లి రామాంజనేయులు అన్నారు. బుధవారం పట్టణంలో ఉమా కళ్యాణమండపంలో ఆలూరు మండల ప్రజాప్రతినిధులు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. శుక్రవారం నుంచి ఆలూరు మండలంలోని కురువల్లి, అగ్రహారం, మొలగవల్లి, మొలగవల్లి కొట్టాలు, అత్తిబెళగల్ గ్రామాల్లో మూడురోజుల పాటు జరిగే ప్రచార కార్యక్రమంలో ప్రతిఒక్క కార్యకర్త హాజరు కావాలన్నారు. ఆలూరు వైకాపా అభ్యర్థి బూచినేని విరుపాక్షి గెలుపు కొరకు ప్రతిఒక్కరు కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు అరికెర వీరేష్, యల్లప్ప, వీరభద్రారెడ్డి, రాజశేఖర్‌రెడ్డి, అత్తిబెళగల నాగేంద్ర, శ్రీధర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టెండరు పిలువకుండనే బిల్లుడ్రా సమాదానం చెప్పాలన్నా మున్సుపల్ సభ్యులు

**: ఒక్క రూపాయ పని అయిన చేశారా?**

**: మా వార్డులో కూడా లక్షలే.. కోట్లుకాదు**



**నంద్యాల, జనవరి 31, ప్రభాతవార్తప్రతినిధి**

నంద్యాల మున్సుపాల్టిలో ఏమి జరుగుతోంది పనులు చేయకుండానే బిల్లుడ్రా ఏలా అవుతున్నాయి, శానిటేషన్ సిబ్బంది గోడును ఎందుకు పట్టించుకోలేదు. వారికి అందవలసిన వాటిని ఎందుకు నాణ్యమైనవి ఇవ్వలేక పోతున్నారని అనదికార బిల్లు ఎలా డ్రా అవుతున్నాయంటు సమాదానము చెప్పాలని స్వపక్ష సభ్యురాలైన మాజీచైర్మన్ దేశం. సులోచన పట్టుపట్టగ దానికి సభ్యులంతా ఏకభవించగా బడ్జెట్ సమావేశాల మున్సుపల్ సభ గందరగోళలంగా మారింది. బుదవారము 11గంటలకు నంద్యాల మున్సుపల్ బడ్జెట్ సమావేశాల సభ చైర్మన్ మాబున్నీసా అద్యక్షన నిర్వహించారు ఇందులో 2024-25 బడ్జెట్ ప్రతులను కమీషనరు రవిచంద్రారెడ్డి చదివి వినిపించారు .అనంతరము జిరో అవర్‌లో కొనసాగతా తెలుగు దేశం ఫోరం లీడరు మాబువలి మాట్లాడుతు నా వార్డులో ఇంత వరకు ఒక్క రూపాయ పని జరుగ లేదని ఇది విపక్ష సభ్యుని వార్డు అని పక్షపాతము చూపిస్తున్నారన్నారు. ఇప్పుడు చెప్పకుంటే మరో 5 నెలల పాటు సమావేశములు జరుగవని అన్నారు. నంద్యాలలో మిగతా వార్డులో పనులు జరిగినప్పుడు నా వార్డులో ఎందుకు జరుగ లేదని సమాదానము చెప్పాలని కోరారు. దీనితో మిగతా సభ్యులు కలుగ చేసుకుని మైకులాగుకోవాలని అన్నారు. దీనితోసభలో కాసేపు గందరగోళము చోటు చేసుకుంది దీనితో దేశం సులోచన కలుగ చేసుకోవడము జరిగింది ఇద్దరి మద్య ఒక నిమిషము పాటు వాదోపవాదనలు జరిగాయి అనంతము సులోచన మాట్లాడుతూ అసలు సమవేశాలు 5 నెలలపాటు ఎందుకు జరుగవు ప్రత్యేక సమావేశాలు పెట్టుకోవచ్చని అన్నారు. మీరు మా పార్టి రాదని అంటున్నారా అంటు ప్రశ్నించారు. దీనితో మాబువలి నేను అలా అనలేదు, మీరే వక్రీకరిస్తున్నారని అన్నారు. దీనితో సభ ఒక్క సారిగా టెక్షన్ వాతవరణములోకి వెల్లింది. అనంతము సులోచన కొనసాగిస్తు మున్సుపాల్టిలో జరిగిన పనులు గురించి శ్వేత పత్రము విడుదల చేయాలని టెండరు లేకుండా పనులు ఎలా



చేస్తున్నారు. పనులు చేయకుండానే బిల్లులు ఎలా డ్రా చేస్తున్నారు. ఈ విషమంలో ఒక ప్రదాన పత్రికలో కూడా అర్టికల్ వచ్చిందన్నారు. పనులు చేయకుండా కోట్లు ఎలా డ్రా అవుతున్నాయో చెప్పాలని పట్టు పట్టారు. అసలు ఇంత హడావుడిగా మీటింగు ఎందుకు పెట్టాల్సి వచ్చిందంటు ప్రశ్నించారు. దోమల నిరవారణకు ఎందుకు తక్కువ బడ్జెట్ పెట్టారు అలాగే శానిటేష్ వర్కర్లకు అయిల్, గ్లోజులు, సబ్బులు లాంటివి ఎందుకు సరఫరా చేయడము లేదు. తాను చైర్మన్‌గా సమయంలో వర ర్కర్లకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చేశామని ఇటీవల 100మంది మా ఇంటి వద్దకు వచ్చి తమ గోడును చెప్పుకున్నారని అన్నారు. 300మంది సమ్మె చేస్తు వారి గురి ంచి ఎందుకు పట్టించుకోలేదన్నారు. వర ర్కర్లకు అయిల్ ఇతర వాటిని సరఫరా చేయక పోతే వారు మనలను ఎలా సురక్షితంగా పెట్టుతారన్నారు. శానిటేషన్ వర్కర్లే మనకు డాక్టర్లు అన్నారు. అరోగ్య సురక్ష కింద రూ 4లక్షలు ఖర్చు చేసి రూ 25,30 లక్షలు ఎలా డ్రా చేశారు. అలాగే సురక్షలో రూ 16లక్షలు ఏమైనాయి ట్రాక్టరు రెంటుకు ఎందుకు తీసుకున్నారు దానికి ఖర్చు ఎంత ఇవ్వన్ని చైర్మన్‌కు తెలిసి జరుగుతున్నాయా మీకు ఎందుకు తెలియడము లేదు అంటు ప్రశ్నించారు. రాష్ట్ర స్థాయిలో అవినీతి జరుగడము లేదు ఇక్కడ నంద్యాలో జరుగు తుందని ప్రతిపక్షాలు, పత్రికలు దుమ్మెత్తి పోస్తున్నాయి మీరు చదువటములేదా చూడటము లేదా? మీడియాతో పాటు సోషియల్ మీడియాలో వస్తున్నాయి,.ఇదిఇక్కడ స్థానికంగా మా పార్టికి చెడ్డ పేరు వస్తుందని మీరు వెంటనే దీనిపై శ్వేత పత్రము విడదుల చేయాలని అమె పట్టు పట్టారు. అనంతరము కృష్ణమోహన్ కలుగు చేసుకుని మా వార్డులో కూడా పనులు తక్కుగా జరుగుతున్నాయన్నారు. అనంతరము వైయస్ చైర్మన్ పాంషావలి కలుగు చేసుకుని మున్సుపాల్టి కాంట్రాక్టర్లు పనులు చేయలేదని వారిని బ్లాక్ లిస్టులో పెట్టితే ఎవరు ముందుకు వస్తారని కావును అదికారులు కౌన్సిల్ సభ్యులు కూర్చోని చర్చించుకోవాలని కోరారు అనంతరముశిల్పానాగినరెడ్డి మాట్లాడుతూ అబివృద్దిజరుగ లేదని అంటున్నారు జరిగిన దానిని ఇక్కడ బోర్డుపై చూపించాలని కోరారు. చైర్మన్ కలుగు చేసుకుని అన్ని విషయాలపై చర్చించి చర్యలు తీసుకుంటామని చెప్పారు.